కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 27 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 176, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## జర్నలిస్టుల అక్రిడేషన్ పొడిగింపు




హైదరాబాద్ సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీతో అక్రిడేషన్ కార్డుల గడువు ముగియనుంది. తదితర కారణాల వల్ల ఈ గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తున్నట్లు ఐ అండ్ పీఆర్ అధికారులు పేర్కొన్నారు. అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు అధికారులు తెలియజేశారు.




## పరమ్ రుద్ర... సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

వర్చువల్ విధానంలో కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

2

# జగన్‌ను తిరుమలకు రానివ్వం

ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు భార్యతో వచ్చి పట్టువస్త్రాలు సమర్పించని జగన్
ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని వస్తున్నారు
మరోమారు తిరుమలను అపవిత్రం కానివ్వం
జగన్ తిరుమల రాకపై స్వామీజీల ఆగ్రహం



తిరుపతి సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) తిరుమల లడ్డూ వివాదంలో ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 28న తిరుపతికి వెళ్లనున్నట్లు వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో తిరుమలలో పలువురు స్వాములు నిరసనకు దిగారు. మరోమారు తిరుమలను అపవిత్రం కానివ్వమని అన్నారు. ఏ మొహం పెట్టుకొని జగన్ తిరుమలకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గో బ్యాక్ జగన్ అంటూ గురువారం అలిపిరి వద్ద శ్రీనివాస ఆనంద స్వామీజీతో పాటు పలువురు స్వాములు ఆందోళనకు చేపట్టారు. గో బ్యాక్ క్రిస్టియన్ జగన్ అంటూ ప్లే కార్డ్స్‌తో నినాదాలు చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఐదు సంవత్సరాలు భార్యతో వచ్చి పట్టువస్త్రాలు సమర్పించని జగన్ ఇప్పుడు ఎందుకు తిరుమలకు వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నో ఆలయాలపై దాడి జరిగినప్పుడు నోరు మెదపని జగన్ ఇప్పుడు ..మిగతా 2లో

## జగన్ తిరుమల వెళితే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే

తిరుమల లడ్డూ, విద్యాసంస్థలను భ్రష్టు పట్టించిన జగన్
మంత్రి నారా లోకేష్



2

# నేతలు చెప్పింది చేసి నేరస్తులు కావద్దు

## కాళేశ్వరం తప్పులపై చర్యలు తీసుకుంటే ఇరిగేషన్ మొత్తం ఖాళీ అవుతుంది

కాళేశ్వరం తప్పులపై ఎవరిని బాధ్యులను చేయాలి
ప్రపంచ అద్భుతంగా అభివర్ణించిన గత పాలకులు
ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
నాణ్యత విషయంలో అధికారులు రాజీ పడరాదు
గత ప్రభుత్వ నిర్వాకంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం
700 మంది ఏఈఈలకు నియామక పత్రాలు



హైదరాబాద్ సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు ..మిగతా 2లో



## 30 రోజుల్లో... డిజిటల్ హెల్త్ కార్డులు

దుర్గాబాయి దేశ్ ముఖ్‌లో రెనోవా క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్ సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్స్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉంది. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారు'అని తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు.

## జనసేనలో చేరిన బాలినేని, సామినేని

కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్



2

## కేటీఆర్‌కు సృజన్ రెడ్డి లీగల్ నోటీసులు

రేవంత్ రెడ్డి బావమరిది కాదు అల్లుడు అవుతాడు
అమృత్ టెండర్లలో అవినీతి ఆరోపణలు



హైదరాబాద్ సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయనకు లీగల్ నోటీసులు అందాయి. తెలంగాణ ప్రభుత్వం శోధ కంపెనీకి ఇచ్చిన అమృత్ పథకం టెండర్లలో అవినీతి జరిగిందన్న ఆరోపణలపై సృజన్ రెడ్డి ఈ ..మిగతా 2లో

## సైబర్ తరహాలో... మానవ అక్రమ రవాణా

నేరం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు
జాతీయ సదస్సులో హోంమంత్రి అనిత



2



## క్రీడారంగంలో వెనుకబడ్డాం

క్రీడారంగానికి మౌలిక సదుపాయాల కల్పన
అందుబాటులోకి స్టేడియంలు.. క్రీడా ప్రాంగణాలు
ప్రజలను క్రీడలు.. వ్యాయామం వైపు మళ్లించాలి
యువజన సర్వీసులు, క్రీడలపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,సెప్టెంబర్26(నిఘా న్యూస్) మౌలిక సదుపాయాల కల్పనతో క్రీడా రంగానికి తిరిగి ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. యువజన సర్వీసులు, క్రీడల శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సవిరీక్ష చేశారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో క్రీడా రంగానికి ప్రోత్సాహం ఇచ్చామని నాడు పలు స్టేడియాలు, క్రీడా ప్రాంగణాల నిర్మాణం చేపడితే గత ప్రభుత్వం అన్ని పనులు నిలిపివేసిందని చంద్రబాబు నాయుడు అన్నారు. నాడు ప్రారంభమై కొంతమేర పూర్తి అయిన స్టేడియాలు, క్రీడా ప్రాంగణాలు, క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన 35 క్రీడా వికాసకేంద్రాల పూర్తికి రూ.23 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను క్రీడలు, వ్యాయామం వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని,.క్రీడలు అంటే కేవలం పోటీల్లో పాల్గొనే ..మిగతా 2లో

# కేసీఆర్ మళ్లీ వస్తడు.. మీ సంగతి చూస్తడు

- రేవంత్ రెడ్డి మొగోడివైతే చెప్పు ఫార్మా సిటీ రద్దు అయ్యిందా!
- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందాకు పాల్పడితే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక



రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేంవత్ తెరలేపారని అన్నారు. ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ విరీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు ..మిగతా 2లో

## యాదగిరిగుట్ట లడ్డూలను ల్యాబ్ పంపిన అధికారులు

తిరుమల వ్యవహారంతో అప్రమత్తం అయిన తెలంగాణ
ఆలయాల్లో ప్రసాదాల నాణ్యతపై ఆరా
విజయ నెయ్యినే వాడాలని దేవాదాయ శాఖ ఆదేశాలు



2

## ఇప్పట్లో ఉప ఎన్నికల ముచ్చటే లేదు

పార్టీలను విలీనం చేసుకున్న ఘనత బీఆర్ఎస్ వారిదే
ఇప్పుడు నీతి వాక్యాలు వల్లించడం విడ్డూరం
మాజీమంత్రి కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు



జనగామ సెప్టెంబర్ 26(నిఘా న్యూస్) తెలంగాణలో అవినీతి, అక్రమాలకు మారుపేరు బీఆర్ఎస్ అంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా విమర్శించారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే జిల్లాను ఆరు ముక్కలు చేశారని చెప్పారు. జిల్లాను ముక్కలు చేయొద్దని అన్నందుకే రెండోసారి తనకు మంత్రి పదవి ఇవ్వలేదని ..మిగతా 2లో

# నేతలు చెప్పింది చేసి నేరస్తులు కావద్దు

**మొదటి పేజీ తరువాయి...**

వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్లు కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్ డిపార్ట్‌మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.

# పరమ్ రుద్ర... సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 26(నిఘా న్యూస్)** దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని, దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

# జనసేనలో చేరిన బాలినేని, సామినేని

**అమరావతి,సెప్టెంబర్26(నిఘా న్యూస్)** వైసీపీకి ఇప్పటికే రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి సహా మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యలు జనసేనలో చేరారు. మంగళగిరి జనసేన ప్రధాన కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి నాయకులను స్వాగతం పలికారు. ఈ ముగ్గురితో పాటు వైసీపీ కీలక నాయకులు జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ నాయకులు అవనపు విక్రమ్, అవనపు భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పీటీసీ యాదాల రత్నభారతి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. కీలక నేతలు ఒకేసారి జనసేనలో చేరడంతో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న వేళ కీలక నాయకులంతా వైసీపీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి, కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేశారు. బాలినేని మంత్రిగానూ పనిచేశారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డితో బాలినేనికి బంధుత్వం ఉంది. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని ఆ పార్టీని కాదని జనసేనలో చేరినట్లు తెలుస్తోంది.బాలినేని, కిలారు, సామినేని బాటలోనే మరికొందరు నాయకులు పయనించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వారం రోజుల్లో కీలక నేతలు జగన్‌కు గుడ్‌బై చెప్పి జనసేనలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజీనామా చేసిన నాయకులు సైతం టీడీపీ, జనసేనలో చేరతారంటూ ప్రచారం జరుగుతోంది. పార్టీని వీడుతున్న వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం లేనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జగన్ వైఖరి నచ్చక పోవడంతోనే వీళ్లంతా పార్టీని వీడుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కీలక నాయకులు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో కేడర్ సైతం జనసేనలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా కీలక నేతల అనుచరులు మొదట పార్టీలో చేరుతుండగా, దశలవారీ ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీలోకి తీసుకురానున్నట్లు చర్చ జరుగుతోంది. జనసేనలో వైసీపీ కీలక నాయకుల చేరిక నేపథ్యంలో మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యతో పాటు వారి అనుచరులు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణ పనుల కారణంగా ఒక్కో నాయకుడి వెంట లోపలకు నలుగురిని మాత్రమే అనుమతించారు. భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చిన తరుణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# క్రీడారంగంలో వెనుకబడ్డాం

**మొదటి పేజీ తరువాయి...**

వాళ్లకు సంబంధించిన విషయంగానే చూడవద్దని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అన్ని వయసుల వాళ్లు కూడా క్రీడల్లో భాగస్వాములు అయ్యేలా చేయాలన్నారు. గతంలో గ్రామాల్లో కబడ్డీ, వాలీబాల్ వంటి ఆటలు ఆడేవారని ఇప్పుడు టీవీలు, ఇతర మాధ్యమాల కారణంగా ఆ సంస్కృతి పోయిందని సీఎం అన్నారు. మళ్లీ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తే ప్రజలు ఆటల వైపు మొగ్గుచూపుతారని సీఎం అన్నారు. కబడ్డీ వంటి ఆటలకు ఆటస్థలాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ పనులు చేయవచ్చని తెలిపారు. ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలు క్రీడా ప్రాంగణాల నిర్మాణానికి ముందుకు వస్తే వారి పేర్లు పెట్టుకునే అవకాశం కల్పించాలని సూచించారు. తద్వారా ఆయా గ్రామాల్లో క్రీడా వసతులుఏర్పాటు అవుతాయని సీఎం అన్నారు. ఆటల ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందని ఐక్యత పెరుగుతుందని ఇదొక మంచి సంస్కృతిగా నిలుస్తుందని సీఎం అన్నారు. 2027లో వచ్చే జాతీయ క్రీడలు మన రాష్ట్రంలో నిర్వహించాలనేది లక్ష్యంగా పెట్టుకుని అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిచేయాలన్నారు. 2017లో రూపొందించిన క్రీడా పాలసీ 2022లో ముగిసినా వైసీపీ ప్రభుత్వం కొత్త పాలసీ రూపకల్పనపై చొరవ చూపలేదని, నూతన క్రీడా పాలసీని రూపొందించాలని ఆదేశించారు. క్రీడా ప్రాంగణాల నిర్మాణంతో పాటు గత ఐదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వాటిని మళ్లీ నిర్వహణలోకి తీసుకు రావాలని ఆదేశించారు. మెడల్స్ సాధనలో రాష్ట్రం వెనుకబడి ఉందని ఈవిషయంలో ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. తిరుపతి, అమరావతి, వైజాగ్‌ను క్రీడా హబ్‌గా మార్చాల్సిన అవసరం ఉందని, ఈ మూడు ప్రాంతాల్లో అన్ని క్రీడల నిర్వహణకు సకల సౌకర్యాలు కల్పించాలన్నారు. గత ప్రభుత్వం నిలిపేసిన ప్రాజెక్ట్ గాండీవ, ప్రాజెక్ట్ పాంచజన్య, ప్రాజెక్ట్ విజయ, దే బోర్డర్స్, స్పోర్ట్స్ నర్సరీస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. అన్ని స్టేడియాల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలన్నారు. 2019కి ముందు టీడీపీ ప్రభుత్వంలో క్రీడా అకాడమీల ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదింపులు జరిపి వెంటనే వాటి ఏర్పాటు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. వారు ఆసక్తి చూపకపోతే కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలన్నారు. క్రీడా నగరంగా అమరావతిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ అతిపెద్ద స్టేడియం నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్ర సచివాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా చిన్న పాటి స్పోర్ట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయంలో విధుల అనంతరం అధికారులు, ఉద్యోగులు కొద్దిసేపు ఆటలు ఆడుకునే అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్రంలో సాధ్యమైనంత మేర కలెక్టరేట్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో స్పోర్ట్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ గ్రౌండ్స్, యూనివర్సిటీ గ్రౌండ్స్, ప్రైవేట విద్యా సంస్థల గ్రౌండ్స్ ను సామాన్య ప్రజలకు నిర్దేశిత సమయం వరకు అందుబాటులోకి తేవాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల ప్రజలు వ్యాయామం, ఆటలు ఆడుకునేందుకు అవకాశం కలుగుతుందని సీఎం అన్నారు. ఈ సమీక్షలో మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ తరహాలో మానవ అక్రమ రవాణా

**అమరావతి సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్)** ముంబయి నటి కాదంబరి జిత్వానీ కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశామని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడిరచారు. ఈ కేసులో తప్పు చేసిన ఎవరినీ వదిలే ప్రసక్తే లేదన్నారు. కేసులో కేసులో కొంతమంది పోలీసులను విచారిస్తున్నామని మంత్రి చెప్పారు. విచారణ తర్వాత కొంతమంది పోలీసులపై చర్యలు ఉంటాయన్నారు పేర్కొన్నారు. ముంబయి నటి కేసును ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సీరియస్‌గా తీసుకున్నారని మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. కాగా, హీరోయిన్ జిత్వానీ కేసు రాష్ట్రంలో కలకలం సృష్టించింది..ఈ కేసుకు సంబంధించి ముగ్గురు ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీలపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిన విషయం విదితమే. ఇక ఈ కేసులో ఏ1గా ఉన్న కుక్కల విద్యాసాగర్ ను డెహ్రాడూన్‌లోని ఓ రిసార్ట్‌లో అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకొచ్చిన విషయం విదితమే. మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి విద్యాసాగర్ కు అక్టోబర్ 4వ తేదీ వరకు రిమాండ్ విధించిన విషయం విదితమే. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా మానవ అక్రమ రవాణా పెరుగుతోందని ఏపీ హోం మంత్రి అనిత అన్నారు. సైబర్ నేరాలతో అధికంగా ఈ తరహా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. కౌంటరింగ్ సైబర్ అనబుల్డ్ హ్యూమన్ ట్రాఫికింగ్ పై విజయవాడలో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి సదస్సును హోం మంత్రి ప్రారంభించారు. ప్రజ్వల ఎన్జీవో, యూఎస్ కాన్సులేట్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సు రెండు రోజుల పాటు జరగనుంది. వివిధ రాష్ట్రాల నుంచి జడ్జిలు, పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ఉద్యోగాలు, మ్యారేజీ బ్యూరోల ముసుగులో ఆన్‌లైన్ ద్వారా మానవ అక్రమ రవాణా జరుగుతోందని హోం మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాల్ సెంటర్ల ద్వారా విదేశాలకు కూడా మానవ అక్రమ రవాణా జరుగుతోందని చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# కేసీఆర్ మళ్లీ వస్తడు.. మీ సంగతి చూస్తడు

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా పోయిందా అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? వీరీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం ఫార్మా సిటీని రద్దు చేసిన మాట నిజమే అయితే, ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా, ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు. ఏ రైతులెక్కతే నీకు ఓటేశారు. వారే నీ పార్టీ అంతు చూస్తారు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం ఆనాడు సేకరించిన 14 వేల ఎకరాలు కండిషనల్ ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకున్నాము. అంటే ఫార్మా సిటీ కోసమే మేము తీసుకుంటున్నాము అని స్పష్టంగా జీవోలో పేర్కొంటూ ఫార్మా సిటీ కోసం భూములను తీసుకున్నాం. ఇవాళ ఆ భూములను రియల్ ఎస్టేట్ దందా కోసం, ఫ్యూచర్ సిటీ అనే డ్రామాల కోసం, ఫోర్త్ సిటీ అనే హంగామా కోసం, ఏఐ సిటీ అనే హడావుడి కోసం మళ్లించి దాంట్లో నుండి వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం. దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను. భూ దందాలను తప్పకుండా బయటపెడుతాం. ఫార్మా సిటీ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నా. ఫార్మా సిటీని కొనసాగిస్తే 14 వేల ఎకరాల్లో ఉండాలి లేదా రద్దు చేస్తే ఆ భూమి రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు అహంకారంతో అడ్డగోలుగా అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులకు శిక్ష తప్పదు. రిటైర్ అయినా రికవరీ చేయించే బాధ్యత తానే తీసుకుంటానని కేటీఆర్ హెచ్చరించారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల్లా, కార్యకర్తల మాదిరి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న పల్లెలను గ్రామపంచాయతీలుగా మార్చి 54 కొత్త రేషన్ దుకాణాలు ఏర్పాటు చేశాం. ఆ రేషన్ దుకాణాలను స్థానికంగా ఉండే పొదుపు సంఘాలకు అప్పజెప్పాం. తద్వారా వారికి కొంత ఆదాయం వస్తదని అప్పజెప్పాం. మరి నువ్వేం చేశావు. ఇక్కడున్న కాంగ్రెస్ నాయకుడు తానే రాజు, తానే మంత్రి అన్నట్టు. నేనే ప్రభుత్వాన్ని నడుపుతున్న అన్నట్టు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఆయనకు అధికారులు వంతపాడుతూ ఆగమాగం అవుతున్నారు. మొన్న ఏపీలో ఏం జరిగిందో చూడండి. ఆలిండియా సర్వీస్ ఆఫీసర్లు కూడా సస్పెండ్ అయ్యారు. చట్టం ప్రకారం కాకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తాం అంటే తప్పకుండా ఫలితం అనుభవిస్తారు. ఆలిండియా సర్వీసు ఆఫీసర్లు, పోలీసులు, ఆర్డీవోలు, కలెక్టర్లు ఎవరైనా ఫలితం అనుభవిస్తారు. చట్టం ప్రకారం, ఒళ్లు దగ్గర పెట్టుకోని పని చేయండి. ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే ఊరుకోం. మరో నాలుగేండ్లలో మళ్లీ కేసీఆర్ తిరిగి వస్తరు. మీ సంగతి తప్పకుండా చూస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు. కలెక్టర్, ఆర్డీవోను అడుగుతున్నా 54 రేషన్ దుకాణాలకు 480 మంది దరఖాస్తు చేసుకున్నారు. పారదర్శకత పాటించకుండా లక్షల రూపాయాలకు ఆ పోస్టులను అమ్ముకున్నారని కాంగ్రెస్ నాయకులే ప్రెస్‌మీట్లు పెట్టి ఆరోపిస్తున్నారు. అర్హత ఉన్న బాధితులేమో వాటర్ ట్యాంక్‌లు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌ను, స్థానిక మంత్రులను ఈ విషయంలో సూటిగా అడుగుతున్నా రాతపరీక్ష పెట్టామని అంటున్నారు కదా మెరిట్ లిస్ట్ బయటపెట్టండి. వెంటనే జాబితా ప్రకటించండి. పీజీలు, డిగ్రీలు చదువుకున్నోళ్లకు మార్కులు రావట. పదో తరగతి పాసైన వారికి మార్కులు వస్తాయట. కాంగ్రెస్ కండువా కప్పుకుంటే, లక్షలు సమర్పించుకుంటే మార్కులు వస్తాయట. ఇంత దిక్కుమాలిన రాజకీయాలు చేస్తారా.లక్షల రూపాయాలకు పోస్టులను అమ్ముకుంటారా. మళ్లీ మా టైం వస్తది.. తప్పకుండా అధికారులకు శిక్ష పడుతది. రిటైర్ అయినా రికవరీ చేయిస్తాం.. అతి చేసే వారికి మిత్తితో సహా చెల్లిస్తాం. రేషన్ దుకాణాల బాధితుల తరపున హైకోర్టును ఆశ్రయిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# యాదగిరిగుట్ట లడ్డూలను ల్యాబ్ పంపిన అధికారులు

**హైదరాబాద్,సెప్టెంబర్26(నిఘా న్యూస్)** తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ అయిన నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖఅప్రమత్తం అయ్యింది. రాష్ట్రంలో పలు ప్రధాన ఆలయాల్లోని లడ్డూల నాణ్యతపై టెస్టులు చేపట్టింది. ప్రముఖ దేవాలయాల్లోని నెయ్యి, ఇతర పదార్థాల శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అన్ని టెంపుల్స్‌లో తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇకపై ప్రసాదాల తయారీకి విజయ నెయ్యి, పాలనే వాడాలని దేవాదాయశాఖ ఆదేశాలు జారీచేసింది. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావడంతో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. అన్ని ఆలయాల్లో తనిఖీలు చేపట్టాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. లడ్డూలు, పులిహోర తయారీలో వాడే నెయ్యి, యాలకుల పొడి, జీడిపప్పు, చక్కెర పాకం, బూందీ ఇతర ముడి సరుకుల నాణ్యతను పరిశీలించాలని అధికారులను తెలంగాణ దేవాదాయ శాఖ ఆదేశించింది. దేవాదాయ శాఖ ఆదేశాలతో ఈవోలు ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. నెయ్యి శాంపిల్స్‌ను హైదరాబాద్ లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. కొన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా టెస్టింగ్ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూలను తయారుచేస్తున్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, బాసర, హనుమకొండ భద్రకాళి ప్రసాదాల్లో వినియోగిస్తున్న నెయ్యి, ఇతర పదార్థాలను పరీక్షల కోసం ఇప్పటికే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు అధికారులు పంపించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంలో వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని చర్లపల్లిలోని ల్యాబ్‌కు తరలించారు. యాదాద్రిలో పదేళ్లుగా మదర్ డెయిరీ నెయ్యి వాడకం జరుగుతోంది. నెలకు సుమారు 20 వేల నుంచి 25 వేల కిలోల నెయ్యిని వినియోగించడం జరుగుతుంది. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ప్రత్యేక కమిటీని నియమించారు. కాగా తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటన ఎంతటి దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిరచారు. వైసీపీ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. తిరుమలలో కల్తీ నెయ్యి వాడకం, తిరుమలలో అపచారాలు జరిగాయని, అధికార దుర్వినియోగం జరిగిందని తదితర ఆరోపణలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు సంస్థను( సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ ప్రత్యేక అధికారిగా గుంటూరు ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని సర్కార్ నియమించింది. సిట్ కమిటీలో సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు కొంతమంది పోలీస్ అధికారులకు చోటు కల్పించారు.

# జగన్ తిరుమల వెళితే డిక్లరేషన్ ఇవ్వాల్సిందే

**శ్రీకాకుళం,సెప్టెంబర్26(నిఘా న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి జగన్ దేవుడి జోలికి వెళ్తే ఏమైందో గత ఎన్నికల్లో వీరీరంతా చూశారని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. మనం ఏ మతానికి చెందిన వారమైనా అన్నిమతాలను గౌరవించాలి. మేం చర్చి, మసీదులకు వెళ్లినపుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటాం. తిరుమల వెళ్తానంటున్న జగన్ డిక్లరేషన్ ఇచ్చే సాంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుందని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రెడ్ బుక్ పని ప్రారంభమైంది.తప్పుచేసిన వారిని వదలమన్నారు. శ్రీకాకుళంలో స్కూలు పరిశీలన అనంతరం లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ తిరుమల లడ్డూ నాణ్యతా లోపంతో పాటు అనేక సమస్యలను భక్తులు యువగళం పాదయాత్రలో తన దృష్టికి తెచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక టీటీడీని ప్రక్షాళన చేయాలని ఈవోకు చెప్పామన్నారు. నెయ్యి సరఫరా చేసే కంపెనీ టర్నోవర్ 250 కోట్లు ఉండాలన్న నిబంధనను వైవీ సుబ్బారెడ్డి రూ.150కోట్లకు తగ్గిస్తూ ఎందుకు సవరించారని మంత్రి ప్రశ్నించారు. తిరుమలలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశామని, ఆ కమిటీ విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మధ్య ప్రజావేదిక నిర్వహిస్తున్నార న్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని కేంద్రమంత్రి కుమార స్వామి, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. ప్రైవేటీకరణ లేదని నేను, మా ఎమ్మెల్యేలందరం నిన్న స్పష్టంచేశాం. విశాఖ ఉక్కును బతికించడం కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టుపట్టించింది. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9లక్షలమంది విద్యార్థులు తగ్గిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రస్తుతం మా ముందున్న లక్ష్యం. ఇందుకోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.2500 కోట్లు, గుడ్లు, చిక్కీలకు రూ.200 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లారు. అన్నింటినీ తీర్చుకుంటూ వస్తున్నాం. జగన్ ధ్వంసం చేసిన విద్యావ్యవస్థను ఒక పద్ధతి ప్రకారం బాగుచేస్తాం. అందులో భాగంగానే నేను జిల్లాల పర్యటనకు వెళ్లినపుడు ఒకరోజు పూర్తిగా స్కూళ్ల పరిశీలనకు కేటాయిస్తున్నామని అన్నారు. వాస్తవాలను తెలుసుకోవడానికి స్కూళ్లను తనిఖీ చేస్తున్నా. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాల మెరుగుదలకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు తల్లిదండ్రులు, టీచర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం వహించాలి. ఇందుకోసం పేరెంట్-టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి నుంచి వార్డు సభ్యుడు వరకు అందరం ఈ సమావేశాలకు హాజరై పాఠశాలల మెరుగుదలకు వారి సలహాలు తీసుకుంటాం. పాతర్లపల్లిలో నిర్మాణంలో ఉన్న నాడు-నేడు స్కూలు గోడకూలి విద్యార్థి మృతిచెందిన ఘటనపై అధికారుల నుంచి నివేదిక కోరాం. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం అని లోకేష్ చెప్పారు.

# జగన్‌ను తిరుమలకు రానివ్వం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టారని నిలదీశారు. జగన్ తిరుమల పర్యటనను అడ్డుకుంటామని స్వాములు స్పష్టం చేశారు. తమపైన ఆయన వాహనాలు ఎక్కించుకొని తిరుమలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జగన్ పర్యటన సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నమైతే జగనే బాధ్యత వహించాల్సి వస్తుందని స్వాములు హెచ్చరించారు. మరోవైపు తిరుమలకు జగన్ వచ్చే రోజే అంటే ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాల్లో పూజల్లో పాల్గొనాలని వైసీపీ నేతలు, కార్యకర్తలకు జగన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, స్వామివారి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను,రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా సీఎం చంద్రబాబు అసత్య ప్రచారం చేశారు. తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారు. చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైయస్సార్‌సీపీ పిలుపునిస్తోంది' అని జగన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్ ఈనెల 28న తిరుపతికి వచ్చి అలిపిరి నడక దారిలో తిరుమల చేరుకుని 29న శ్రీవారిని దర్శించుకుంటారని సమాచారం.

# కేటీఆర్‌కు సృజన్ రెడ్డి లీగల్ నోటీసులు

**మొదటి పేజీ తరువాయి...**

నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీకి నోటీసులు అందించారు. తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సృజన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాగా గత కొంత కాలంగా, తెలంగాణ ప్రభుత్వం అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ వెంటనే విచారణ చేపట్టి నిజాలను బహిర్గతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి అధీనంలో ఉన్న పురపాలక శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ టెండర్ల విషయంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని బంధువులకు మోసపూరితంగా వందల కోట్ల కాంట్రాక్టులు దక్కేలా చేశారనేది ఆయన ప్రధాన ఆరోపణ. రేవంత్ కుటుంబానికి సంబంధించి అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టులు కేటాయించారని కేటీఆర్ అన్నారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8 వేల 888 కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నేతలతో పాటు, బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఖండిరచారు. ఈ అంశంపై కేటీఆర్‌కు ఎవరో తప్పుడు సమాచారం ఇచ్చారన్న సృజన్, రేవంత్ రెడ్డికి సొంత బావమరిదిని కాదని, తనకు అల్లుడని చెప్పారు. సృజన్‌కు రాజకీయాలతో సంబంధం లేదని వివరించారు.

# ఇప్పట్లో ఉప ఎన్నికల ముచ్చటే లేదు

**మొదటి పేజీ తరువాయి...**

ఆరోపించారు. స్టేషన్ ఘనపూర్‌లోగురువారం మాజీమంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వమే కాలరాసిందన్నారు. పదేళ్లపాటు కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని విమర్శించారు. గతంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన బీఆర్ఎస్ నేతలే ఇప్పుడు కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. శాసనసభా పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అన్నారు. తెలంగాణ ఉపఎన్నికలు రావని.. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని వెల్లడిరచారు. కోర్టులు, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందని వెల్లడిరచారు. ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని అన్నారు. ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో ఉప ఎన్నిక రావని, వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. కోర్టులపై, ప్రజాస్వామ్యంపై తమకు గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని.. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని తెలిపారు. కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ అయిందని కడియం శ్రీహరి విమర్శలు గుప్పించారు. కాగా... రాష్ట్రంలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదేపదే చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కీలక అసెంబ్లీ స్థానం స్టేషన్‌ఘనపూర్‌కు త్వరలో ఉపఎన్నిక వస్తుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికల్లో తాటికొండ రాజయ్య విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి పోటీచేసి విజయం సాధించారు. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల సమయానికి కడియం పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కడియంతో పాటు పలువురు బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కడియం వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన వీరనారి

### షాద్ నగర్ లో ఐలమ్మ జయంతి వేడుకలు

### రజక సంఘాల ఆధ్వర్యంలో నివాళి



**షాద్ నగర్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** ఆధిపత్య వర్గాల పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి దొరలను గడీల నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద స్థానిక రజక సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా వర్గాల నాయకులు ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ చాకలి ఐలమ్మ అంటూ ఎమ్మెల్యే శంకర్ తదితరులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో పాల్గొన్న వారిలో అగ్రగణ్యురాలు చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చాకలి ఐలమ్మ కు తగిన గుర్తింపు లభించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా ఐలమ్మ మనవరాలు శ్వేతకు కూడా ప్రభుత్వ గుర్తింపు పదవిలో నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాల సాధన కోసం అన్ని వర్గాలు కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యత వర్ధిల్లాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తాలూకా అధ్యక్షుడు పెంటయ్య, షాద్ నగర్ టౌన్ అధ్యక్షుడు నందిగామ రాంచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, బాబర్ అలీ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, గంగ్రాతి బాలరాజు గౌడ్, కొంకల్ల చెన్నయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్, అగ్గనూర్ బస్వం అప్ప, చలివేంద్రం పల్లి రాజు, మైనార్టీ నేత ఇబ్రహీం, ఖదీర్, జాంగారి రవి, ముభారక్ ఖాన్, డాకం మనీష్ కుమార్, చించెడ్ అనంతం, లింగారెడ్డి గూడ అశోక్, దేవగిరి కృష్ణ, నందిగామ శంకర్, దేవగిరి రామకృష్ణ, జాంగారి జంగయ్య, మన్నేరవి, రజక సంఘం నేతలు అంతయ్య, రాజు, అనిల్, మల్లేష్, నర్సింహ, శ్రీశైలం, గణేష్, జుట్టు అనిల్, కిరణ్, జంగయ్య, లింగారెడ్డి గూడెం అశోక్ రజక సంఘం నేతలు శ్రీశైలం, రమేష్, సిఈఓ శ్రీనివాస్, ఆంజనేయులు, సత్య నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థిని ఫీజు చెల్లించిన ఎమ్మెల్యే

### పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల, జిల్లా కలెక్టర్



**చిలుకానగర్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ కి చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్బి నగర్ లో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గౌతమ్ పూర్ చేతుల మీదుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాలను సద్వినియోగ పరచుకోవాలి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండల సమాఖ్య కార్యాలయంలో వివోఎ, సిఏల సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి హాజరైనారు. వివిధ అంశాలను పోలిస్తే బ్యాంకు లోన్లు ఇవ్వడంలో మెదక్ జిల్లా వెనుకబడి ఉన్నది దీని దృష్ట్యా మెదక్ జిల్లాలోని మహిళా గ్రూపులు ముందుకు పోయే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేశామని వివరించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా పేద నిరుపేదలకు లోన్లు చాలావరకు అవసర పడతాయని పండుగలు ఉన్నాయని మహిళలను ఆర్థికంగా దీర్ఘకాలంగా ఆదాయం పెంపొందించేలా మోటివేషన్ చేయాలని కోరారు. శ్రీనిధి ద్వారా రుణాలు ఇప్పించాలని చెప్పడం జరిగింది రుణాలు ఇవ్వటమే కాకుండా ఎంపీఏ సంఘాలు మొండి బకాయిలు లేకుండా చూడాలని లోకల్ జాతికి సంబంధించిన కోడి పిల్లలు ఒకటి 110 రూపాయలు చొప్పున రేటు ఉందని లబ్ధిదారులను గుర్తించాలని చెప్పడం జరిగింది. వివోఏకు రెండు గేదెల చొప్పున లబ్ధిదారులను గుర్తించాలని చెప్పడం జరిగింది గేదెలను ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావాలని చెప్పడం జరిగింది. ప్రతి సంఘంలో ప్రతి మహిళా అభివృద్ధి చెందాలని చెప్పడం జరిగింది. రుణాలతో పాటు ప్రతి నెలనెల పుస్తక నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

## ఎంఈఓగా సత్యనారాయణకు అదనపు బాధ్యతలు



**తూప్రాన్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పర్వతి సత్యనారాయణకు వివిధ పాఠశాలల్లో తాను చేసిన సేవను గుర్తించి ప్రభుత్వం ఆయనకు అదనపు ఎంఈఓ ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరిగింది. తూప్రాన్ మండలం ఎంఈఓ గా అదనపు బాధ్యతను చేపట్టే క్రమంలో గురువారం పుట్ట కోటలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను గతంలో తూప్రాన్ జడ్పీహెచ్ఎస్హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిగా సేవలందిస్తున్నానని అదే కాకుండా నోడల్ ఆఫీసర్ గా బాధ్యతలను చేయడం జరిగిందని వారు తెలుపుతూ నేను ఒక పేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నానని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించుచున్న విద్యార్థులు వాళ్ళ పరిస్థితిని పూర్తిగా తెలిసిన వాడనని ప్రభుత్వం కల్పించిన ఈ అదనపు బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ మెదక్ జిల్లాలోని విద్యాపరంగా తూప్రాన్ ను నంబర్ వన్ మండలం గా తయారు చేస్తానని హామీ ఇచ్చారు. వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల తీరును ఎల్లవేళలా పసిగడతానని వాటి అభివృద్ధికి కృషి చేస్తానని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే వాటిని సమకాలిన పద్ధతిలో అమలు పరుస్తానని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు.

## క్రీడల్లో జెఎంజె విద్యార్థుల ప్రతిభ



**మనోహరాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలంలోని జెఎంజె స్కూల్ నుండి నాగచైతన్య, రవి చందర్, లు రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలో పాల్గొన్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ కె. అనిత సిస్టర్ కరస్పాండెంట్ మదర్ ఆల్ఫోన్స్ మేరీ, పి.ఈ.టి మహేష్ లు తెలిపారు. వీరిలో నాగచైతన్య సాఫ్ట్ బాల్ లో బంగారు పతకం సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వివరించారు. వీరి ప్రతిభ పై స్కూలు ప్రధానోపాధ్యాయులు కరస్పండేంట్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు కొంతలపాడు విద్యార్థులు



**కర్నూలు, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్) :** రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆర్. కొంతలపాడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి పాల్గొని అభినందనలు తెలియజేస్తూ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ పాఠశాల నుండి అండర్ 14 బాస్కెట్ బాల్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ కొంతలపాడు విద్యార్థులు ఎస్.శివవాణి, కే.లీలావతి బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో ఆర్.మహేష్, కే.అజయ్ ఉత్తమ క్రీడా ప్రదర్శన కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. అండర్ 17 బాస్కెట్ బాల్ జిల్లా జట్టుకు బాలుర విభాగంలో హెచ్. ఆర్. రామ్ చరణ్ ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో కే.రాణి ఉత్తమ క్రీడా ప్రదర్శన కన పరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పోటీలలో వివిధ జిల్లా పరిషత్ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలు గురుకులాలు కేజీబీవీలు క్రీడాకారులు పాల్గొన్నారు. అందులో ఆర్.కొంతల పాడు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి నలుగురు అండర్ 14 విభాగంలో ఇద్దరూ అండర్ 17 విభాగంలో జిల్లా జట్టుకు ఎంపిక అవడం ఎంతో ఆనందకరమన్నారు ఎంపికైన క్రీడాకారులు అండర్ 14 పలనాడు జిల్లాలో జరగబోవు 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ ఛాంపియన్షిప్లో పాల్గొంటారు. అదేవిధంగా అండర్ 17 మాటేరులో జరగబోయే 68వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ బాస్కెట్ం బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని తెలియజేశారు. అంతేకాకుండా క్రీడాకారులకు ఉత్తమ క్రీడా నైపుణ్యాలను నేర్పించిన పిడి రాజశేఖర్ ను అభినందించారు. విద్యార్థులను క్రీడలలో ఎంకరేజ్ చేస్తున్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.

# వెంకటేశ్వర కాలనీ లో పర్యటించిన రజిత రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. గురువారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో కార్పొరేటర్ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి వివరించారు. వెంకటేశ్వర కాలనీ, పద్మావతి కాలనీ, సెవెన్ హిల్స్ కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో 4కోట్ల నిధులతో పనులు ప్రారంభమవుతాయని రజిత రెడ్డి తెలిపారు. వెంకటేశ్వర కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా ఆమె కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ రెడ్డి వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహ చారి పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి వెంకటేష్ గౌడ్ శ్రీకాంత్ సోమయ్య రాజేందర్ రెడ్డి, నరహరి రాజు చారి సురేష్ రవీందర్ ఆర్కే గౌడ్ సాయిలు ముకుందం, కృష్ణ నాయక్, రైల్వే శ్రీను, నాయక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**మధిర, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని మధిర తహశిల్దార్ రాంబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మధిర మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. గురువారం మధిర పట్టణంలో వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఖమ్మం జిల్లా రజక సంఘం అధ్యక్షులు వేల్పుల బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి అధికారులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు,ఆశయాలు అందరికీ తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు,మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్,కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మునుగోడు వెంకటేశ్వర్లు,కర్ణాటక రామారావు, ఎర్రగుంట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు రక్షా కవచ్ శిక్షణ

### హాజరైన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** దమ్మపేట గీత కార్మిక సొసైటీకి చెందిన 26 మందికి అశ్వారావుపేట పట్టణంలో ప్రొహిబిషన్ ఆండ్ ఆబ్కారి శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాటమయ్య రక్ష కవచ్ కోఆర్డినేటర్ ఆలూరి కోటయ్య, గుణగంటి కృష్ణ, ఆబ్బగాని కొటయ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అశ్వారావుపేట పట్టణంలో గల గోకుల బంధంలో గల తాటి వనాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి విజయలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ పాయం నాగరాజు, అట్టం లక్ష్మణరావు అబ్కారీ ఆండ్ ఎక్సైజ్ అశ్వారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ కే.రాజేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులు చెట్లు ఎక్కి దిగే క్రమంలో జరుగు ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షా కవచ్ సేఫ్టీ మోకు ని తయారు చేపించిందన్నారు. ఈ సేఫ్టీ మోకు ఉపయోగించడం వలన తాటిచెట్టు ఎక్కిన గీత కార్మికుడికి గుండెపోటు, కళ్ళు తిరిగిన, పక్షవాతం వచ్చిన, మూర్ఛ వచ్చిన పడిపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు గీత కార్మికుడిని కింద పడకుండా 3200 కేజీల బరువు ఆపేగల సేఫ్టీ బెల్టు, తాడు ద్వారా గీత కార్మికులని కాపాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట గీత కార్మిక సొసైటీ ప్రెసిడెంట్ బంధం చెన్నారావు, సభ్యులు పానుగంటి రామారావు, పర్సా నాగయ్య, మట్టా సత్యనారాయణ, కొనకళ్ళ సత్యనారాయణ, యార్లగడ్డ ఆంజనేయులు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కట్టా ప్రసాద్, యార్లగడ్డ కొండలరావు, యార్లగడ్డ ఏసుబాబు, పానుగంటి ఆదినారాయణ, పానుగంటి నారాయణస్వామి, కాసగాని సూరి, కొనకళ్ళ సురేష్, అశ్వారావుపేట గీత కార్మిక సొసైటీ సభ్యులు, ఎక్సైజ్ కానిస్టేబులు తదితరులు పాల్గొన్నారు.

## మేఘవరం పంచాయతీలో గ్రామ సభ



**శ్రీకాకుళం, సెప్టెంబరు 26 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో అభివృద్ధి,సంక్షేమం కలసి పాలన అందిస్తుందని బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జన్ని పరమేశ్వరరావు అన్నారు.శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం మేఘవరం పంచాయతీ గ్రామ సచివాలయంలో కూటమి నాయకులు, అధికారులు తదితర పార్టీలతో కలిసి గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో పంచాయతీకి సంబంధించి పలు తీర్మానాలు చేస్తూ సంతకాలతో ఆమోదయోగ్యం పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి సభ్యులైనటువంటి బిజెపి నాయకులు బిజెపి మోర్చ జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, నియోజకవర్గం కో– కన్వీనర్ నడిపూరి లక్ష్మీనారాయణ, స్వచ్ఛభారత జిల్లా కన్వీనర్ చిట్టిబారికి లింగరాజు, మోర్చ ప్రధాన కార్యదర్శి రంకిడి నీలయ్య,మండల ప్రధాన కార్యదర్శి శాసపురి శ్రీను, టీడీపీ నుండి మాజీ ఎంపిటిసి కెళ్ళి శ్రీరామ్మూర్తి,ధవళ వందనం, పొట్నూరి చిరంజీవి, మల్లెపురం రామారావు, గంట రాజారావు, వైసీపీ సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రత కోసం సుందర కాండ పారాయణం



**జగ్గంపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** జగ్గంపేట ఆర్యవైశ్య మహిళా మండలి, ఇతిరాజ్ మండలి ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా 68 సర్గలు పట్టణం చేసి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొత్త మాధురి రత్న, ఆండాళ్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో అపశృతి చోటు చేసుకున్న కారణంగా స్వామివారి పవిత్రతకు భగ్నం కలిగిన కారణంగా జగ్గంపేట ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సుందరాకాండ పారాయణం నిర్వహించి స్వామివారికి క్షమాపణ కోరుతున్నామని లడ్డును అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను ప్రతి ఒక్కరు కాపాడే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త చంద్రిక, అప్పన రజిని, బొండాడసౌమ్య, కొత్తసాయి లక్ష్మి, బోండా సుభద్ర, దారా శ్రీలక్ష్మి, కొత్త సుభాషిని, కొత్త రజిని, మాతంశెట్టి లావణ్య జగ్గంపేట ఆర్యవైశ్య మహిళా మండలి, యతిరాజ్ మండలి, వాసవి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు కాట్రావులపల్లి విద్యార్థులు



**జగ్గంపేట, సెప్టెంబర్ 26 (నిఘ న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నియోజకవర్గస్థాయి వాలీబాల్ సెలక్షన్స్ లో జిల్లాకు ఎంపిక అవడం జరిగినది. అదేవిధంగా బాలుర విభాగంలో షటిల్ బ్యాడ్మింటన్ కు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగినది. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాస రావు అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుంకర రవిబాబు, వైస్ చైర్మన్ లోవరాజు జిల్లాస్థాయిలో వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ లకు సెలెక్ట్ అయిన బాల బాలికలను మెడల్స్ తో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరుస్తు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచి కాట్రావులపల్లి హై స్కూల్ కు పేరు ప్రఖ్యాతలు రాష్ట్ర స్థాయిలో తీసుకురావాలని వారు ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయునిశిరీష,హైస్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**తెలంగాణ పోరాటాయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.**

*–బోడుప్పల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):*

## ఫుట్ పాత్ ఆక్రమణలపై దృష్టి సారించాలి

### ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్




**బాగ్ లింగంపల్లి, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో ఫుట్ పాత్ లా ఆక్రమణ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని, తక్షణమే "హైడ్రా" నగర అంతర్గత ఆక్రమణలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాలు చెప్పినంత తేలిగ్గా పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏ విభాగానికి ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించుకోవాలన్న ఆలోచన లేకపోవడం శోచనీయం అన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు చెరువుల పునరుద్ధరణకు, ఆక్రమణ చెర విడిపించడానికి హైడ్రాను తీసుకురావడం అభినందనీయమని, అయితే హైడ్రా లక్ష్యాల్లో నగరంలో ఫుట్ పాత్ ల ఆక్రమణ అడ్డుకోవడం కూడా ఒకటని రంగయ్య అభిప్రాయపడ్డారు. ఫుట్ పాత్ లు ప్రభుత్వ ఆస్తులేనని, వాటి ఆక్రమణ కారణంగా వాహన రద్దీ తో కాలుష్యం పెరిగి నగర జీవనానికి ప్రమాదకరంగా మారుతోంది. చెరువుల ప్రక్షాళన కోసం కృషి చేస్తున్న "హైడ్రా" ఈ ఫుట్ పాత్ ఆక్రమణలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని రంగయ్య తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేగాక నగరంలో విచక్షణా రహితంగా చెట్లు నరికివేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒక పక్క ప్రభుత్వం చెట్ల పెంపకానికి కోట్లు ఖర్చు పెడుతుండగా అధికారులు చెట్ల కూల్చివేతను పట్టించుకోక పోవడం హాస్యస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉప్పల్ సిపిఎం కార్యదర్శిగా కె.ఊర్మిళ




**ఉప్పల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** ఉప్పల్-బి -శాఖ మహాసభ గురువారం ఉప్పల్ సిపిఎం కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ కే.ఊర్మిళను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఎం ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా జే.వెంకన్న, కే.ఊర్మిళలు మాట్లాడుతూ కామ్రేడ్ దివంగత నేత సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఉప్పల్ నుండి నారపల్లి వరకు నిర్మించే ఫ్లైఓవర్ కారిడార్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ సిపిఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తారని వెల్లడించారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ నాయకులు ఆంజనేయులు, మేరీ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు



**రాజోలి, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** రాజోలి మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు 54 మంది పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరమైన అన్నీ రకాల పరీక్షలు జరిపారు. రాజోలి మండల పరిధిలోని తూర్పు గార్లపాడు 3, పడమర గార్లపాడు 1, రాజోలి 31, తుమ్మిల్ల 6, పెద్ద తాండ్ర పాడ్ 8, ముండ్ల దీన్నే 5 పారిశుధ్య కార్మికులకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమ లో టిబి నోడల్ పర్సన్ జయప్రకాశ్,హెల్త్ సూపర్ వైజర్ హెలెన్, రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం లు ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మోత్కూరు ఏబీవీపీ నూతన కార్యవర్గం

### పట్టణ కార్యదర్శిగా సాయి హర్షిత్




**మోత్కూరు, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మోత్కూరు శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఏబీవీపీ కన్వీనర్ సుర్వి మణికంఠ పాల్గొని మాట్లాడారు.ఏబివిపి 1949 జూలై 9న కేవలం 5 మంది విద్యార్థులతో ప్రారంభమై 2023 నాటికి 50 లక్షల మంది విద్యార్థులతో ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా విరాజిల్లుతుందన్నారు. ఎబివిపి విద్యార్థులు సమస్యలను పరిష్కారం చేస్తూ విద్యార్థులను జాతీయ వాదులుగా తయారు చేస్తూ గత 75 సం.రాలుగా కాలేజీ క్యాంపస్ ను ఆధారం చేసుకుని పనిచేస్తుందని అన్నారు.మోత్కూరు పట్టణ కార్యదర్శిగా నునేముంతల సాయిహర్షిత్,సంయుక్త కార్యదర్శిగా వినాయక్,సంజయ్ ఉపాధ్యక్షుడిగా కదారి శివశంకర్,అంచిత నగర, కార్యవర్గ సభ్యులుగా సాయిగణేష్,వరుణ్,శ్రవణ్ ను ఎన్నుకున్నారు.

సుందర నగరంగా శ్రీకాకుళం..

# స్వచ్ఛతా హి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాకుళాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు.ఏడు రోడ్ల కూడలి వద్ద ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయ వద్ద నాగావళి నది తీర ప్రాంతంలో పరిశుభ్రత గల స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి గురువారం ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగావళి వంశధార నదుల పరిశుభ్రత పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. నగరంలో అన్ని ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీటిని ఒకే ప్రాంతానికి చేర్చి దానిని శుభ్రపరచి నదిలో వదిలే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇందుకు నిదులు, భూమిని కూడా కేటాయించినట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను రివర్ వ్యూ పార్క్ దగ్గరలో డంప్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు వినియోగించే కొబ్బరి బొండాలు, డైపర్స్, శాంపూ ప్యాకెట్లు, తదితరమైన వ్యర్థ పదార్థాలు నదీ తీర ప్రాంతంలో వేయరాదని, వ్యర్థాలను ఇంటి వద్దే వుండనిస్తే పారిశుధ్యం కార్మికులు వచ్చి తీసుకు వెలతారన్నారు. సేకరించిన చెత్తను విశాఖపట్నంలో గల వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు తరలిస్తామన్నారు. రోడ్లు పైన, కాలువల్లో చెత్త వేస్తున్నారని, ప్రజలు గమనించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించి క్లీన్ అండ్ గ్రీన్ లో మంచి ర్యాంకు సాదించాలన్నారు. స్వచ్ఛత హి సేవా ఒక్క శ్రీకాకుళంలోనే కాదు జిల్లా అంతటా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం



అక్టోబర్ 2వ తేదీ వరకు ఉంటుందని, ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని భాగస్వాములు కావాలని ఆయన కోరారు.స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ నదులు దైవాలతో సమానమని శ్రీకాకుళం జిల్లాలో ఉన్న నాగావళి, వంశధార నదుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. దేశంలో స్వచ్ఛ నగరాల జాబితాలో శ్రీకాకుళం ఉండాలనేది లక్ష్యమన్నారు. శ్రీకాకుళం నగరంలో నాగావళి నది ప్రవహించే ఒడ్డున సుందరమైన పార్కులు, చక్కని రహదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్కులో జిల్లా




కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మొక్కలు నాటి పెయిటింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి.తారక ప్రసాద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి.కరుణ శ్రీ, రిటైర్డ్ ఆర్డీఓ పిఎంజె బాబు, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో.. అదనపు తరగతి గదుల పనులకు శ్రీకారం

**చిలుకానగర్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నర్సింహారెడ్డికి చిల్కానగర్ డివిజన్లోని ఎంపీపీస్ ప్రభుత్వ పాఠశాలలలో అదనపు తరగతి గదుల గురించి రెండు రోజుల క్రితం వినతి పత్రం ఇచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన స్పందిస్తూ గురువారం చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు విద్యాశాఖ నుండి డి.ఇ బుగ్గయ్య గౌడ్ వారి సిబ్బంది పాఠశాలకు తరగతి గదుల సంబంధించిన కొలతలను తీసుకోవడం జరిగింది. వెంటనే ప్రతిపాదనలు పూర్తి చేసి నూతన తరగతు గదులు పనులు పూర్తయ్యే విధంగా ఏర్పాటు చేస్తానని చెప్పడం జరిగింది. కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రత్యేకంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ నరసింహా రెడ్డికి చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదుల సమస్య పై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ప్రధాన



ఉపాధ్యాయులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు కలెక్టర్ నివాళులు




**నారాయణపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రజావాణి గదిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి,చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అన్నారు.

# తిరుమల లడ్డూ పవిత్రతను కాపాడాలి



**గోల్నాక, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీనెయ్యిని వినియోగించడాన్ని నిరసిస్తూ గోల్నాక జైస్వాల్‌గార్డెన్ లోని మైసమ్మ దేవాలయము వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి కాలనీవాసులు పాలభిషేకం చేసి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వెంకటేశ్వర స్వామి భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల ప్రసాదంలో వాడే నెయ్యిని కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీసిన దోషులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలనికోరారు. అన్య మతస్తులను టిటిడి ఛైర్మన్ గా, ఉద్యోగస్తులుగా నియమించడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంస్పందించిఇతరమతస్తులైనఉద్యోగులుగా తొలగించాలని, టీటీడీలో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. ఆధ్యాత్మిక ధార్మిక చింతన కలిగి అగమ శాస్త్రం తెలిసిన వారిని సభ్యులుగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాలనీపెద్దలురామాగౌడ్,యాదవ్‌రెడ్డి, శ్రీహరిచారి, దిలీప్ గౌడ్,ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, రామస్వామి, సుదర్శన్ రెడ్డి, మోహన్ రావు, రాజేష్, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ధీర వనిత జయంతి వేడుకలు



**మోత్కూరు, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి వీరనారి చాకలి ఐలమ్మ129వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ గురువారం ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భూమి,భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం నాడు రజాకార్ల ఎదురొడ్డి పేద ప్రజలకు అండగా నిలిచిన ఐలమ్మస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత,స్థానిక నాయకులు మేడబోయిన శ్రీశైలం యాదవ్,బోడ భాస్కర్, జనార్దన్,వెంకన్న రవి, అమృత,సత్తయ్య,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటనా పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తి

### షాద్ నగర్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**షాద్ నగర్. సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ఆత్మగౌరవ ప్రతీక అని షాద్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. అదేవిదంగా ప్రతిఘటనా పోరాటానికి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత వై. అంజయ్య యాదవ్ లు అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధ, ఆత్మగౌరవ ప్రతీక, వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి సందర్భంగా వారందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని అన్నారు. తెలంగాణ సామాజిక, సాంస్కృతిక, అస్థిత్వ ఉద్యమంలో స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటంలో, పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనక నాటి వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. చిట్యాల ఐలమ్మ ఆకాంక్షలకు అనుగుణంగానే పదేండ్ల బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర తొలిప్రభుత్వం, బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ, ప్రగతి కార్యాచరణను అమలుచేసిందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ సబ్బండ వర్గాలకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వేలకోట్ల రూపాయలతో పలు పథకాలను అమలుచేసి వారిని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిపిందన్నారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన



చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించే దిశగా నాటి బీఆర్ ఎస్ ప్రభుత్వం వారి జయంతిని అధికారంగా నిర్వహించాలని నిర్ణయించి అమలుచేసిందన్నారు. బలహీన వర్గాలు, నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మకు మనమర్పించే ఘన నివాళి అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, అంజయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్,కొత్తూరు దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు గిరిబాబు నివాళులు



**రామంతాపూర్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణికని తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తి నిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు పేర్కొన్నారు. రామంతపూర్ రజక సంఘం దగ్గర వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి తవిడ బోయిన గిరిబాబు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెజ్జం యాదగిరి, నరసింహ,బుర్ర నరసింహ, బుర్ర మహేందర్,రామంతపూర్ రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి రవి, మొగిలి లింగం, ప్రసాద్, అరుణ్ సాయి, చంద్రం, బుల్లెట్ అశోక్, లింగం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ

**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పెద్దఅంబర్ పేట్, తట్టి అన్నారం, అర్.కె.నగర్ కాలనీలో గురువారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, భారతీయ భూ విజ్ఞానిక సర్వే శిక్షణా సంస్ట బండ్లగూడ హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ, తడి, పొడి హానికరమైన




చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్తను తరలించే వాహనములకు ఇచ్చుట గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్కే నగర్ 15వ వార్డు, మరియు 17వ వార్డులో శ్రమదాన కార్యక్రమంలో భాగంగా రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి, కౌన్సిలర్ లు మద్ది శ్రీధర్ రెడ్డి పాశం అర్చన దేవిడి గీత కోటేశ్వరరావు పరశురాం కమిషనర్ రవీందర్ రెడ్డి భారతీయ భూ వైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా.మాధ్యూ జోసెఫ్ డా.మల్లేష్ గంజి వార్డు ఆఫీసర్లు పారిశుద్ధ్య జవాన్లు, సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఎస్ఆర్టిసి చైర్మన్ గా కొనకళ్ళ.. అభినందనలు తెలిపిన ఆళ్ళ

**గన్నవరం, సెప్టెంబరు 26 (నిఘా న్యూస్):** ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ-దిశ నిర్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 99 మంది ఎన్.డి.ఏ కూటమి నాయకులకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేసి అందులో భాగంగా మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావును ప్రతిష్టాత్మకమైన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కి నూతన ఛైర్మన్ గా నియమించటం జరిగింది. గురువారం జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన కొనకళ్ళ నారాయణరావుకు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు పోతుగంటి పీరయ్య తదితరులు గుడివాడ శాసనసభ్యుల వెనిగండ్ల రాము, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమారరాజా సమక్షంలో రైతు కండువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఇదే విషయమై కృష్ణాజిల్లా బాపులపాడు మండలం, రంగన్నగూడెంలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య క్యాంపు కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఉమ్మడి కృష్ణా



రాజకీయాల్లో సీనియర్ నాయకునిగా వున్న కొనకళ్ళ నారాయణరావు మొదట్లో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని 2009, 2014 ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో అభివృద్ధికి బాటలు వేశారని, 2014- 2019 ఎన్.డి.ఏ ప్రభుత్వంలో పార్లమెంట్ ప్యానెల్ స్పీకర్ గా పనిచేసి ఆంధ్రప్రదేశ్ కు ఎంతో గౌరవాన్ని తెచ్చారని, 2018 లో ఆయన కృషి ఫలితంగానే వీరవల్లి ఎల్.సి.నెం.331 రైల్వే మాన్యువల్ గేటు స్థానంలో ఆర్.ఓ.బి. మంజూరైందని, 2019లో పార్లమెంటు సభ్యునిగా ఓటమి చెందిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మచిలీపట్నం పార్లమెంటు కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఇప్పటివరకు సేవలందిస్తూనే ఉన్నారని ఎన్.డి.ఏ పొత్తులో భాగంగా 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పోటీచేయగా ఆయన విజయానికి తీవ్ర కృషి చేశారని, కొనకళ్ళను రాష్ట్రస్థాయి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.ఛైర్మన్ గా నియమించటం కృష్ణాజిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన గౌరవమని తెలిపారు.

# నేడు ఎస్ఎఫ్ఐ విద్యార్థుల మహా గర్జన

### ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల అధ్యక్షులు లక్ష్మణ్




**పెబ్బేరు, సెప్టెంబర్26 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి నేడు 27న విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల అధ్యక్షులు లక్ష్మణ్,కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఛలో హైదరాబాద్ మహాగర్జనకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8,245 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,అద్దె భావనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపి, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల మరమ్మతులు చేయించాలని డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, రాష్ట్రంలో నూతన విద్యావిధానం 2020 అమలు ఆపి, ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు శివకోటి, వెంకటేష్, మహేష్,సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరులో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**పెబ్బేరు, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మహానీయురాలి విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరమణ, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్,గంధం రంజిత్ కుమార్,యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి పూలమాలలు వేసి గురువారం నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్,బానుప్రకాష్ రెడ్డి, శివకుమార్, సత్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు సత్యనారాయణ రెడ్డి,ఎల్లస్వామి పాల్గొన్నారు.

# కూటమి చేతిలో.. నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం

### టెక్కలి వైఎస్ఆర్సీపీ ఇంచార్జీ తిలక్



**శ్రీకాకుళం, సెప్టెంబరు 26 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ప్రతి ఒక్కరి మీద కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని అటువంటి బాదితులందరికీ అండగా ఉంటూ వారి తరపున న్యాయపోరాటం చేస్తామని వైఎస్ఆర్పిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ అన్నారు. గురువారం టెక్కలి మండలం తిర్లంగి గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకుల కక్ష సాధింపులకు భలై ఇల్లు కోల్పోయిన సాహుకరి నీలకంతేశ్వరరావు కుటుంబాన్ని తిలక్ గురువారం పరామర్శించారు.ఇంటిని కోల్పోయిన వారి నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లోని విచ్చలవిడిగా కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ప్రజల్లో భయంధాలను కలిగిస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారని ఇటువంటి వాటికి అధికారులు కూడా వత్తాసు పలకడం బావ్యం కాదని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని అధిక అధికారులు నిష్పక్షపాతంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ క్రిష్ణ, వైఎస్ఆర్ సీపీ నాయకులు సత్తారు సత్యం గుజ్జు మోహన్ రెడ్డి కోరాడ కామేష్, తిర్లంగి వైఎస్ఆర్ సీపీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం




**గాజువాక, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** గాజువాక గవర్నమెంట్ మోడల్ ఐటిఐ లో 34 లక్షల నిధులతో పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద సిఎస్ఆర్ కంప్యూటర్ ల్యాబ్ కు అయ్యే నిధులను వెచ్చించడం ఆనందంగా ఉందని తెలిపారు.

# పేద కుటుంబానికి మైసమ్మ యూత్ సాయం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కొండని కొండయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.కొండయ్య రోజువారీ కూలీపని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.పెద్ద కూతురు మానసిక రుగ్మతతో బాధపడుతుంది. నిరుపేద కుటుంబమైనా మానసిక ధైర్యంతో కుటుంబాన్ని నెట్టుకోస్తున్న సంధర్భంలో కాలం చిన్నచూపు చూసింది.గత కొన్ని నెలల క్రితం ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ కి వెళ్లడంతో వైద్యులు పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహించగా కడుపులో పెద్ద ప్రేగుకు కణితి ఉన్నదని వైద్యులు గుర్తించారు.సర్జరీ చేయాలని ఇందుకు దాదాపు పది లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో బాధిత కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని కొంత మంది యువకులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును తెలుసుకున్న గ్రామానికి చెందిన మైసమ్మ యూత్ సభ్యులు వెంటనే స్పందించి మానవత్వంతో తమవంతు సహాయంగా



10 వేలు రూపాయలు కొండయ్య కుటుంబానికి అందజేశారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల సభ్యులు తమకు తోచిన విధంగా సహకారం కొండయ్య కుటుంబానికి అందించాలని యూత్ సభ్యులు కోరారు.

# నిప్పు కణిక చాకలి ఐలమ్మ.. డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్

**వరంగల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి,కారంపోడి రోకలిబండనే ఆయుధంగా మలుచుకొని భూస్వాములతో కలబడి నిలబడి పోరు చేసిన దిశాలి,వీర వనిత చాకలి ఐలమ్మని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. గురువారం (చిట్యాల) చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా హనుమకొండ హంటర్ రోడ్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైట్కర్యశాలి చాకలి ఐలమ్మని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు మోరే అయిలయ్య, మహ్మద్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశస్థ యాప్ పై రెండురోజుల శిక్షణ






**దమ్మపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలంలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ విద్యార్థులను స్క్రీనింగ్ ద్వారా గుర్తించి వారికి అనుకూలమైన విద్యాబోధన చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశస్త యాప్ నిర్వహణపై గురువారం దమ్మపేట ఉన్నత పాఠశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కీసరి లక్ష్మి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, కనకదుర్గ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించి ప్రత్యేక అవసరాల విద్యార్థులకు కావలసిన వివిధ అంశాలపై రెండు రోజులలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రశస్త యాప్ ద్వారా దివ్యాంగ విద్యార్థులను గుర్తించి వారికి స్క్రీనింగ్ ద్వారా పరిశీలించడం జరుగుతుందని యాప్ విధివిధానాలను మండల ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ ,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు

**వరంగల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ లో గురువారం ఘనంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆనాడు రజాకారులు చేస్తున్న అరాచకాలను సహించలేక వారికి ఎదురు నిలిచి పోరాటం చేసి, వారిని తరిమి కొట్టిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129 వ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం మేరకు 42వ డివిజన్లోని గవిచర్ల క్రాస్ రోడ్ నందు చాకలి ఐలమ్మ చిత్రపటానికి కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్ మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలను వేసి, కేకు కట్ చేసి, పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తినేని రామమూర్తి, దామెరకొండ కరుణాకర్, కర్ర కుమార్, పూసల కిరణ్, బత్తిని వీరభద్రయ్య, ఆవునూరి కుమారస్వామి, కంచ సాంబయ్య, జీనుక రమేష్, విలాసాగరం శ్రీనివాస్ చిన్న, ఎండి బషీర్, వనం వేణు, షంకేశి అనిల్, వద్దే శిరీష్, ఆవునూరి రవి, కంచ మల్లయ్య, బండ్ల ప్రవీణ్, రొడ్డ రంజిత్, పాలకుర్తి సుమన్ గౌడ్, మజ్జిగ తిరుమల్, దేవునూరి వెంకటేశ్వర్లు, బజ్జూరి సుధాకర్, ఆడెపు రఘు, రజక సంఘం నాయకులు మునుకుంట్ల ఆగయ్య, మునుకుంట్ల చంద్రమౌళి, కత్తెరపల్లి వేణు, కత్తెరపల్లి రాజయ్య, మల్లేశం, మహిళా నాయకురాల్లు మునుకుంట్ల విజయ, అంబటి



రమ, కందగట్ల మమత, విలాసాగరం సంధ్య, కందగట్ల అమరావతి, బజ్జూరి రేణుక, వనం లావణ్య తదితరులు పాల్గొన్నారు. 32వ డివిజన్లో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పద్మ రవి మాట్లాడుతూ బాంచన్ దొర కాళ్లు నొక్కుతానే వ్యవస్థలో పెట్టి చాకిరి విముక్తి కోసం ఒక మహిళ అట్టడుగు వర్గాలకు చెందిన ఐలమ్మ విరోచితమైన పోరాటాని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వేణు నాగపురి సంజయ్ బాబు వాణి విద్యానికేతన్ ప్రిన్సిపల్ సామల సుధాకర్ నాయకులు బత్తిని రంజిత్ కస్తూరి వంశీ బండి భాస్కర్ అనిల్ సినూరి శ్రీనివాస్ నరిగే శ్రీను కురుమ రామగిరి శోభన్ కొండరాజు బత్తిని సతీష్ యాదగిరి బ్రహ్మం రమేష్ ఉపేందర్ మారపాక శీను తాళ్లపల్లి శివ తౌడు మధు మొగిలి నీలం విన్ను రాజమణి పద్మ స్వప్న వెలిశాల పద్మ రమ తదితరులు పాల్గొన్నారు.

# స్టడీటూర్ తో అభివృద్ధికి మార్గం సుగమం

### జియాగూడ బీజేపీ పార్టీ కార్పొరేటర్ బోహిని దర్శన్



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** మహా నగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన కార్పొరేటర్ల స్టడీటూర్ హైదరాబాద్ నగరంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎంతగానో దోహద పడనుందని జియాగూడ బీజేపీ పార్టీ కార్పొరేటర్ బోహిని దర్శన్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ ఈనెల 21వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మేఘాలయ, గౌహతి, అస్సాం, యుపి, లక్నో ప్రాంతాలలో కార్పొరేటర్లకు వేర్వేరుగా గ్రూపుల వారీగా స్టడీ టూర్లు నిర్వహించిన విషయం విధితమే, పాతబస్తీ నుంచి జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ దంపతులు మేఘాలయ, గౌహతి, అస్సాం స్టడీటూరు వెళ్లారు. ఈ స్టడీటూర్లో భాగంగా బంగ్లాదేశ్ సరిహద్దులో దేశంలోనే క్లీన్ విలేజ్ గా ప్రఖ్యాతిగాంచిన గ్రామాన్ని, అక్కడి పచ్చదనం పరిశుభ్రత నిర్వహణ తీరుతెన్నులపై అధ్యయనం చేసినట్లు ఈ సందర్భంగా బోహిని దర్శన్ వివరించారు. అస్సాంలో గార్బేజీ రీసైక్లింగ్, జనావాసాల నుంచి రోజుకు రెండుసార్లు చెత్తను ఉచితంగా సేకరించే విధానం, ట్రాఫిక్ నిర్వహణ, వాటర్ హార్వెస్టింగ్, తాగునీటి నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై నిర్వహించిన అధ్యయనం ఈ స్టడీటూర్లో ఆహ్లాదాన్ని, విజ్ఞానాన్ని పంచడమే కాకుండా అవగాహనను పెంపొందించుకునే అవకాశం కల్పించినట్లయిందని పేర్కొన్నారు. స్టడీ టూర్లో భాగంగా చివరి రోజున అస్సాం రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించినట్లు బోహిని దర్శన్ పేర్కొన్నారు.

# రామంతపూర్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**రామంతాపూర్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తౌఫిక్ బొడ్డుపల్లి కృష్ణ దానయ్య బోడుపల్లి రవి డివిజన్ అధ్యక్షులు రఫీక్, ఆకారపు అరుణ్, మదారి లింగం, లింగమయ్య, వల్లపు శ్రీకాంత్ యాదవ్, సోమయ్య,ప్రసాద్, మధు, ప్రభాకర్, నామ్ రాజి రెడ్డి, విజయ్ భాస్కర్ గంగపుత్ర, ఉపేందర్ రెడ్డి, సతీష్ గౌడ్, శగా శ్రీధర్, సందీప్, భాస్కర్, మహేందర్ ముదిరాజ్, అనిల్, అశోక్, సాయి యాదవ్, ముదిగొండ విజయ్, అరుణ్ సాయి, జిత్తు, జంబులింగం, బాలరాజ్, బిక్షపతి, భీమేష్, చిన్న రాజేష్,పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంలో యాంత్రీకరణపై సదస్సు



**మేడిపల్లి, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో జాతీయ యంత్రీకృత పారిశుద్ధ్య వ్యవస్థ చర్య కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు పాల్గొన్నారు. కే.ఏ.ఎం.ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పారిశుద్ధ్య వ్యవస్థ చర్య తీసుకునే పలు కీలక అంశాలపై డాక్టర్ స్మిత్ సింగ్, మిథున్ కుమార్ ప్రసంగించారు. ఈ పథకం స్వచ్ఛ భారత్మిషన్-అర్బన్ 2.0 కింద ప్రారంభించబడింది. దీని ముఖ్య ఉద్దేశ్యం మానవ శ్రమను తగ్గించడం, యంత్రాల ద్వారా పారిశుద్ధ్య పనులను నిర్వహించడం తదితర అంశాలపై చర్చ జరిగింది. పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య బీమా శిక్షణ, సామర్థ్య నిర్మాణం, పారిశుద్ధ్య సంబంధిత వాహనాలు, పరికరాల కొనుగోలుకు మూలధన సబ్సిడీ, ఈ పథకం ద్వారా ప్రతి మాన్ హెూల్ను యంత్రాల ద్వారా నిర్వహించేలా మారుస్తారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికుల భద్రత పెరుగుతుంది.

# బెస్ట్ కార్డియాలజిస్ట్ గా మాలకొండా రెడ్డికి అవార్డు



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఓయూలో ప్రపంచ గుండె పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కార్డియాలజీ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ మాలకొండరెడ్డికి 'ద బెస్ట్ కార్డియాలజిస్ట్ అవార్డు-2024' రాష్ట్రం నుంచి ఒక్కరిని ఎంపిక చేసినట్టు టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొ.కృష్ణ మాలకొండ రెడ్డి గత 25 సం.లుగా సీనియర్ కార్డియాలజిస్ట్, కార్డియాలజిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా, లైఫ్ మెంబర్ ఐఎంఏ, జాతీయ, అంతర్జాతీయ మెడికల్ జనరల్ లో 50 పైగా ఆర్టికల్స్ ప్రచురించబడ్డాయి. సీనియర్ కార్డియాలజిస్ట్ కన్సల్టెంట్ అపోలో హాస్పిటల్ జూబ్లీహిల్స్లోఎన్నో అవార్డులను అందుకున్నారు.

# మంత్రులను కలిసిన... గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ నేతలు



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద మార్కెట్ గడ్డి అన్నారం. వ్యవసాయ (పండ్లు)మార్కెట్ కమిటీ నియమకానికి కృషి చేసిన రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమట్ రెడ్డి వెంకటరెడ్డి రాష్ట్ర రవాణ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గురువారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సి హెచ్ భాస్కరా చారి డైరక్టర్లు జైపాల్ రెడ్డి అంజయ్య మేకం లక్ష్మి మచ్చేందర్ రెడ్డి రఘుపతి రెడ్డి గణేష్ నాయక్ నరసింహా బండి మధుసూదన్ రావు నవరాజ్ గోవర్ధన్ రెడ్డి వెంకట్ గుప్తా ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని మంత్రులు అభినందించారు.

# త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను వెంటనే మార్చాలి

- త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పుకోసం రైతులందరూ ఐక్యం కావాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

**వలిగొండ, సెప్టెంబరు 26 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను ప్రభుత్వం వెంటనే మార్చాలని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పుకోసం జరుగుతున్న పోరాటంలో రైతులందరూ ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ 18 వ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు చిన్న, సన్నకారు రైతులను పొట్టగొట్టే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మారుస్తామని హామీలు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మారుస్తూ రైతులను మోసం చేస్తున్నాయని ప్రభుత్వాలు వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు విషయంలో మొండిగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేందుకు రైతులందరూ రాజకీయాల కతీతంగా ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మరియు భువనగిరి ఎంపీ లు అలైన్మెంట్ మార్పు కోసం రైతులతో కలిసి కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఉద్యమించాలన్నారు. రైతులందరూ రాజకీయాల కోసం ఆలోచిస్తూ కూర్చుంటే నష్టపోయేది రైతులేనని త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు కోసం




జరుగుతున్న పోరాటంలో రైతులందరూ ఐక్యమై అలైన్మెంట్ మార్పు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ ఉద్యమంలో సిపిఎం, రైతు సంఘం అగ్ర భాగాన నిలబడుతుందని తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణమాఫీ కాని వారందరికీ వెంటనే రుణమాఫీని వర్తింపజేయాలని అర్హులైన పేదలందరికీ తక్షణమే ఐదు లక్షల రూపాయల ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్కట్పల్లి నేలపట్ల గ్రామాల మధ్యన అసంపూర్తిగా ఉన్న ఒక కిలోమీటర్ బిటి రోడ్డు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షత వహించగా మహాసభలో పిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ పాల్గొని మాట్లాడారు శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి నాయకులు చేగూరి నరసింహ,మాడుగుల వెంకటేశం,ఆకుల మరయ్య,రొండి మల్లేశం, గోగు కిష్టయ్య,కళ్లెం విజయలక్ష్మీ,చేగురి రాములు,మెట్టు లక్ష్మమ్మ,సిర్పంగి స్వప్న,మాడుగుల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, కొండాపూర్ గ్రామంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు రజక సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలమాలలు వేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగరాజు, టిఆర్ఎస్ సీనియర్ నేత బాల్ రెడ్డి,రజక సంఘం అధ్యక్షుడు ఎల్లయ్య,రామయ్య, బాలచందర్, సతీష్, రాజు, సతీష్, చిన్న బాబు,రజక యూత్ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

*-ముస్తాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):*

# దొరలపై తిరగబడ్డ శివంగి ఐలమ్మ

### మల్కాజిగిరిలో ఘనంగా వీరనారి జయంతి వేడుకలు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ వీర నారి భూస్వాములు దొరల పెత్తనంపై తురగబడిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రాష్ట్ర వ్యాపితంగా ఘనంగా జరుగుతున్నాయి. అందులో బాగంగా గురువారం మల్కాజిగిరి సర్కిల్ జ్యోతి నగర్ బీసీ సంఘాల ఆధ్వర్యంలో రజక సంఘం కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన వేడుకలు జరిగాయి. మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ జ్యోతి నగర్ దోబీ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జరిగే వేడుకలను అడ్డుకునేందుకు కొందరు సమస్యలు సృష్టించే ప్రయత్నం చేశారు. ఉద్రిక్త వాతావరణం మద్య మల్కాజిగిరి జీహెచ్ఎంసి కమిషనర్, పోలీస్ సిఐ అక్కడికి చేరుకొని జయంతి వేడుకలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర



అధ్యక్షుడు కామల్ల ఐలన్న పాల్గొని మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నే వాడికె భూమి కోసం, చేసిన పోరాటం చరిత్రలో నిలిచిందన్నారు, చిట్యాల అయిలమ్మ స్ఫూర్తితో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో 4500 మంది పోరాట యోధులు అమరులయ్యారని, ఆ పోరాట స్ఫూర్తితో గతంలో ఉన్న దోబీ ఘాట్ ను రజకులకు వచ్చే విధంగా రజకులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు పలుకుతు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తరవున కూడా పోరాటాలు నిర్వహిస్తామని ఐలన్న తెలిపారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు జి.పాండు, బీసీ కులం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు బత్తిని నరసింహ గౌడ్, పిట్టల భాస్కర్, పేపర్ శ్రీనివాస్, చుక్క సుధాకర్, జోగు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు ఆర్.సత్యనారాయణ, వి.ప్రవీణ్ కుమార్, కే.శ్రీకాంత్, వి.సతీష్, ఏ.తిరుపతి, ఆర్.యాదగిరి, ఆర్.శంకర్, ఆల్ పార్టీ నాయకులు రామచంద్రం, టీ.యాదయ్య గౌడ్, సిద్ధిరాములు, కె.శంకర్ ఏం.బాబు, అజీజ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## మహిళల ఆత్మగౌరవానికి ఐలమ్మ ప్రతీక

### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ వీర వనిత, రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సంఘం మండల అధ్యక్షుడు పుల్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.భూమికోసం భుక్తి కోసం పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ అందరికీ ఆదర్శమని. ఐలమ్మ పోరాటాలను నాయకులు కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు దేవయ్య,శేరయ్య, బాలయ్య,పర్శరాములు,అనిల్, బిక్షపతి నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఘటనా పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ

- చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం
- కాంగ్రెస్ నాయకులు యాదగిరి గౌడ్




**కాప్రా, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** అణచివేతకు గురైన బలహీన వర్గాల తిరుగుబాటు తత్వానికి, ఆత్మగౌరవ ప్రతిక అని పాండాల యాదగిరి గౌడ్ అన్నారు. అదేవిదంగా ప్రతిఘటనా పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నిలిచారని ఆయన అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ లో ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాండాల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధ, ఆత్మగౌరవ ప్రతీక, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారందించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని అన్నారు. తెలంగాణ సామాజిక సాంస్కృతిక, అస్థిత్వ ఉద్యమంలో స్వయం పాలన కోసం కొనసాగిన పోరాటంలో, పెద్ద ఎత్తున బహుజనులు భాగస్వామ్యం కావడం వెనక నాటి వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆకాంక్షలకు అనుగుణంగానే కార్యాచరణ ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని ఆయన తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించే దిశగా చాకలి ఐలమ్మ జయంతిని అధికారంగా నిర్వహించాలని నిర్ణయించి అమలుచేసిందన్నారు. బలహీన వర్గాలు, నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేయడమే ఐలమ్మకు మనమర్పించే ఘన నివాళి అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాండాల యాదగిరి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సభలో ప్రోటోకాల్ వివాదం

### షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి సురేఖ





**సిద్దిపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాలపై గురువారం దుబ్బాక మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సి ఎస్టి చైర్మన్ బక్కి వెంకటయ్యలు హాజరైనారు. ముందుగా నియోజకవర్గంలోని పేదింటి ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తుండగా సభలో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ ప్రోటోకాల్ ను విస్మరించి, చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డిని వేదికపైకి పిలవడం ఏంటని దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడంతో కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజెపిల మధ్య ఉద్రిక్తత నెలకొంది. చెరుకు శ్రీనివాస్ రెడ్డిని వేదిక పైనుండి కిందికి దింపాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డి చేసిన వాక్యాలతో స్థానిక కాంగ్రెస్ పార్టీ, బీఆరెస్ పార్టీ నాయకుల మధ్య తోపులాట జరగడంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది వారిని సంధాయించే ప్రయత్నం చేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నినాదాలు చేశారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి కనుక ఆయన వేదికపై ఉండాలంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో మంత్రి కొండ సురేఖ పలువురి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసి వెళ్లిపోయారు. అనంతరం ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కూడా వెళ్లిపోయారు.

## తెలుగు తల్లి చాకలి ఐలమ్మ

### ఘనంగా వీరనారి జయంతి వేడుకలు





**వలిగొండ, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు గురువారం రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ విగ్రహ కమిటీ అధ్యక్షులు మైసోళ్ళ లక్ష్మీ నర్సు, వలిగొండ పట్టణ రజక సంఘం అధ్యక్షులు మైసోళ్ళ నరసింహ, కలుకూరి అంజయ్య మైసోళ్ళ యాదగిరి, శంకర్, రమేష్, మచ్చగిరి వెంకటేష్, ప్రవీణ్, తిరుపతయ్య, సత్తయ్య, మైసోళ్ళ శ్రీకాంత్, ప్రశాంత్, నరేష్, మధు, కిషన్, చింటూ సాయి రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### జనావాసాలకు దూరంగా..

## స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను తరలించాలి

### ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం



**కేశంపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు. 2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది. పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## కౌసల్య కాలనీ అభివృద్ధికి కృషి

### కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, 26 సెప్టెంబర్ (నిఘా న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17 వ డివిజన్ కౌసల్య కాలనీ కమిటీ వాసులు సి.సి రోడ్స్, ఇతర అభివృద్ధి నిధుల కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17 వ డివిజన్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, హరీష్ రెడ్డి, ప్రసాద్ రావు, లింగ రెడ్డి పద్మ రావు నాగేశ్వర్ రెడ్డి గొల్ల కృష్ణ ఆండ్ ఇతర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్య సేవలే లక్ష్యం..

## ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్

**వికారాబాద్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** పరిగి పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని నియోజకవర్గ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్.పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రికి సందర్శించే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో డి.సి.హెచ్.ఎస్ అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్ తోడ్పాటు అందిస్తున్నారని వెల్లడించారు. ఆసుపత్రిలోని ఓ.పి విభాగానికి రోజుకు సుమారు 300 వరకు అస్వస్థకు గురైన ప్రజలు వస్తున్నారని తెలిపారు. వారికి మెరుగైన వైద్య సేవలూ అందించడంలో భాగంగా, మాత్రలు, ఔషధాలు అందించడం జరుగుతుందన్నారు. నాలుగు ఐదు రోజుల్లో వ్యాధి అదుపులోకి రాకుంటే, వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి, వ్యాధి నిర్ధారణ అయితే భర్తీ రోగుల చికిత్స విభాగంలో భర్తీ చేసుకొని 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. వర్షాకాలం కావడంతో గతం కంటే రోగుల సంఖ్య పెరిగిందని తెలిపారు. భర్తీ రోగుల చికిత్స విభాగానికి రోజుకు10 నుండి,



20 మంది వరకు ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. భర్తీ రోగుల చికిత్స విభాగంలో రోగులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సరిత గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రతి నెలలో సుమారు 20 మంది వరకు గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మాతా శిశు ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు. చిన్నారుల వైద్య నిపుణులు డాక్టర్ విశ్వతేజ నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ వీణ దంత సమస్యలు ఉన్నవారికి వైద్య సేవలు అందిస్తున్నారని వెల్లడించారు. వానకాలం కొనసాగుతుంది కావున ప్రజలకు జ్వర లక్షణాలు కనిపిస్తే, వెంటనే ఆసుపత్రికి సందర్శించి డాక్టర్లను సంప్రదించి తగు వైద్య సేవలను పొందాలని సూచించారు. ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకుంటేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని, తద్వారా డాక్టర్లు, వైద్య సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తారని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించి, ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# మట్టిని తరలిస్తున్న టిప్పర్లు స్వాధీనం

**సిద్దిపేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామ శివారులో గల యేనె గుట్టలను కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయం కొండపాక మండల తహశీల్దార్ కు తెలవడంతో వారు తమ సిబ్బందితో అక్రమ తవ్వకాలు చేపడుతున్న సంఘటన స్థలానికి చేరుకొని, టిఎస్ 35 టి ఏ 2766 నంబర్ గల టిప్పర్ ను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఒక హిటాచిని కూడా అదుపులోకితీసుకున్నట్లు తెలిపారు. ఇంతకు ముందు టిప్పర్లు సీజ్ అయినా ఆగని మట్టి దందా యథేచ్ఛగా సహజ సంపదను దోచుకుంటున్న మట్టి మాఫియాకు ఆజ్యం పోస్తున్నది ఎవరో కానీ టిప్పర్లు సీజ్ ఐన, వారి అక్రమ మట్టి రవాణ మాత్రం ఆగడంలేదు. కొంతమంది అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి వాల్టా చట్టానికి తూట్లుకొట్టడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి, వ్యవసాయ భూములు బీడువారి నోర్లు తెరుస్తున్నాయి. అక్రమ తవ్వకాలు ఒకచోటు కాదు, సిద్దిపేట జిల్లాలోని, నంగునూర్, కొండపాక, ఖమ్మంపల్లి, తిమ్మారెడ్డి పల్లి, కుకునూర్ పల్లి, తొగుట, శివారుల్లో ఉన్న చెరువులు కుంటలతో పాటు యేనె గుట్టలను



సైతం యథేచ్ఛగా అక్రమంగా పెకిలించి మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా కొంత మంది రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుందని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇందుకు ఉదాహరణగా ప్రతి నిత్యము అక్రమంగా మట్టిని తరలిస్తున్నా మట్టి టిప్పర్లు వ్యతిరేక దిశలో అతివేగంగా వస్తున్న విషయం సంబంధిత పోలీస్ అధికారి దృష్టికి వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో, పట్టిచుకోకుండా పోవడంతో పాటు అది మా పరిధిలోకి రాదని దాటవేస్తూ ఏలాంటి చర్యలు తీసుకోరు, వీరు అక్రమార్జనకు అలవాటు పడడం వల్ల అక్రమ మట్టి తరలింపు వాహనాల తాకిడికి ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు వికలాంగులు అవుతున్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్, మైనింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వల్లే ఇలాటి సంఘటనలు ప్రతినిత్యం చోటు చేసుకుంటున్నాయి. యిదే విషయంపై ఎవరైనా పోలీసులకు సమాచారాన్ని అందిస్తే అది రెవిన్యూ అధికారుల పని మాకు సంబంధంలేదంటారు, రెవిన్యూ అధికారులతో సమన్వయంగా చర్యలు చేపట్టవలసిన పోలీసులు పట్టించుకోకపోవడం వల్లనే అక్రమ మట్టి వ్యాపారులు రెచ్చిపోతున్నారు. అంతేకాకుండా చెరువులు, కుంటలు, యేనె గుట్టలతో పాటు మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుల నుండి సాగునీటి కోసం పెద్దఎత్తున తవ్విన కాల్వ మట్టిని ఇరువైపులా సమీప ప్రాంతంలో గుట్టలవలె పోసిన మట్టిని కూడా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తరలించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమార్కులకు కళ్లెంపడుతుందో చూడాలి.

## తిరుమల పవిత్రతను కాపాడాలని భగవంతు డిమాండ్



**పెబ్బేరు, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడటంపై గతంలో ఉన్న జగన్ ప్రభుత్వాన్ని శిక్షించాలని బీజేపీ నేత పెబ్బేరు మండల బీజేపీ మాజీ మండల అధ్యక్షులు జంగ భగవంతు యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని, లడ్డూ అపవిత్రతకు కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీశారని, పవిత్ర లడ్డూను వ్యాపార కోణంలో చూశారని మండిపడ్డారు. లడ్డూపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాకు పూర్తిగా నమ్మకం ఉందని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వారిపై సీబీఐ దర్యాప్తు కూడా జరపాలని, హిందూ దేవాలయాల్లో హిందువులనే నియమించాలని అన్నారు.లడ్డూ అపవిత్రం అంటే హిందువులపై దాడేనని.. పథకం ప్రకారమే లడ్డూ పవిత్రతను దెబ్బ తీశారని అన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు




**నల్లకుంట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** నవ యువక రజక సంఘం అంబర్ పేట్ అధ్వర్యంలో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వి. హనుమంతరావు, గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య కేంద్ర మంత్రి సతీమణి కావ్య రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు, పులి జగన్ పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నవ యువక రజక సంఘం కమిటీ అధ్యక్షుడు అర్జున్ మాచర్ల , ఉపాధ్యక్షుడు సంతోష్ కోశాధికారి రాజేష్, బాలు, అభి, రాఘవేంద్ర, ఎం.సాయి రామ్, చందు, ఈశ్వర్, శ్రీనివాస్, స్వామి, టీ.మహేష్, కె.రాజశేఖర్ సోమరాజు ఎన్.రాజు ఆర్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ కొండచిలువ పట్టివేత



**వరంగల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గురువారం రాత్రి భారీ కొండ చిలువ కలకలం రేపింది.మహానగర మున్సిపల్ కార్యాలయం పక్కనే వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో భారీ కొండ చిలువ ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు,స్థానిక అటవీశాఖ అధికారులు సమాచారం అందించారు.వెంటనే అక్కడకు చేరుకున్న అటవీశాఖ అధికారులు స్నేక్ క్యాచర్లు కొండ చిలువను బంధించి సురక్షితంగా హన్మకొండ జంతు ప్రదర్శనశాలకు తరలించినట్లు సమాచారం.దాదాపు 15 అడుగులు ఉన్న కొండ చిలువ గతంలో అనేక సార్లు స్థానికులకు కనిపించిందని తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### మంత్రి నారా లోకేష్ కు జర్నలిస్టు సంఘాల వినతి

**విశాఖపట్నం, సెప్టెంబరు 26 (నిఘా న్యూస్):** కూటమి ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం జర్నలిస్టులకు ఉచితంగా 4 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు పలు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి అందజేసి ఆయనతో చర్చించారు. నగరంలోని ఎన్టీఆర్ భవన్ లో గురువారం కలసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టి తెచ్చారు.ఇతర రాష్ట్రాల్లో రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 10వేల నుంచి రూ. 15వేల వరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నాయని, అదే మాదిరిగా మన రాష్ట్రంలోనూ కల్పించాలని కోరారు. కోవిడ్ తో మృతి చెందిన జర్నలిస్టులకు రూ.5 లక్షల పరిహారం, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలలో 50 శాతానికి పైగా ఫీజు రాయితీ,ప్రెస్ అక్రిడేషన్లు పెంపు, జర్నలిస్టు సంఘాలకు మీడియా అక్రిడేషన్ కమిటీలలో ప్రాతినిధ్యం, జర్నలిస్టులపై దాడుల నివారణకు ఐ పవర్ కమిటీలు ఏర్పాటు, స్మాల్ దినపత్రికలు, వార,పక్ష,మాస పత్రికలకు సమాచార,పౌర సంబంధాల శాఖ యాడ్స్ విడుదల తదితర సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ సమస్యలపై స్పందించిన లోకేష్ స్కూల్ ఫీజు రాయితీ విషయంలో కలెక్టర్ల తో మాట్లాడుతానని, జర్నలిస్టులకు గృహాలు కేటాయిస్తామనితెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో జర్నలిస్టులు ఉన్నారని, పరిస్థితులను బట్టి ఇతర సమస్యలను పరిశీలిస్తామని తెలిపారు.లోకేష్ ను కలిసిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధుల బృందంలో



లోకల్ న్యూస్ పేపర్ అసోసియేషన్(ఎల్ ఎన్ ఏ) అధ్యక్షుడు పి.సత్యనారాయణ, ఐజేయూ సభ్యుడు ఆర్.రామచంద్రరావు, ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు కె.చంద్రమోహన్, జాప్ ప్రధాన కార్యదర్శి కె.ఎం.కీర్తన్, ఆల్ ఇండియా స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్,సీనియర్ జర్నలిస్టులు బి.నారాయణరావు, సురేష్,ఏపీజేయూ అధ్యక్ష,కార్యదర్శులు బి శ్రీధర్,ఎం.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## జ్వర లక్షణాలకు నాణ్యమైన వైద్యం అందించాలి

### డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న తరుణంలో డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటూ జ్వర లక్షణాలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డి.సి.హెచ్.ఎస్ అధికారి డాక్టర్ రాజు డాక్టర్లకు సూచించారు. పర్యవేక్షణలో భాగంగా రంగారెడ్డి జిల్లా డి సి హెచ్ ఎస్ అధికారి డాక్టర్ రాజు రాజేంద్రనగర్ కు పర్యటించి, సామాజిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గలతో కలిసి ఆరోగ్య కేంద్రంలోని అన్ని వైద్య విభాగాలను పరిశీలించారు. ఓపి విభాగంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను నేరుగా పరిశీలించారు. ఫార్మసి విభాగానికి సందర్శించి వానకాలం కొనసాగుతుంది కావున మాత్రలు, ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రసూతి విభాగానికి సందర్శించి, గర్భవతులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భవతులకు సమయానుసారంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ పరీక్షలు తప్పనిసరి చేయించాలని సంబంధిత డాక్టర్లను సూచించారు. పలు సూచనలు సలహాలు చేశారు. ఆసుపత్రి పరిశుభ్రతను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్లతో, ఆసుపత్రి వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వానకాలం ఇంకా కొనసాగుతుంది. కావున ప్రధానంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. కావున డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ముఖ్యంగా జ్వర లక్షణాలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని వెల్లడించారు. డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధుల జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే రోగికి తగిన వైద్య సేవలు ప్రాథమికంగా అందిస్తే వ్యాధి నిర్మూలన అవుతుందని గుర్తు చేశారు. తద్వారా ఇతరులకు వ్యాధులు సంక్రమించే అవకాశం పూర్తిగా తగ్గుతుందని తెలిపారు. వ్యాధుల నిర్మూలనే లక్ష్యంగా విధులు నిర్వహించాలని, ఆస్పత్రి డాక్టర్లకు, ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం సురక్షితంగా ఉంచడమే మన బాధ్యతగా విధులు నిర్వహించాలని, తద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టంగా వివరించారు.



ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో 42 డివిజన్ ఆదర్శ కాలనీ అంగన్వాడీ కేంద్రం నందు పోషణ మాసం సందర్భంగా గురువారం కుటుంబాలతో ఆహార ప్రదర్శన చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ గుండు చందన మాట్లాడుతూ పిల్లలకు బయటి ఆహార పదార్థాలైన జింక్ ఫుడ్ మొదలగునవి ఇవ్వరాదని ఇంటిలో తయారు చేసుకునే వివిధ రకాల వంటలు తల్లులే చేసి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అనిత, జ్యోతి రాణి, వినీత, నజీమా యశోద,ఏఎన్ఎం శారద యమునా మమత స్వరూప, రాజ్యలక్ష్మి ఆశాలు, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

*-వరంగల్ సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):*

## మూసీ భూములను అమ్మిన వారిని అరెస్టు చేయాలి

### సామాజిక కార్యకర్త న్యాయవాది శ్రీకాంత్



**అంబర్ పేట, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** మూసీ పరివాహక ప్రాంతాల్లో పేద ప్రజలకు అక్రమంగా స్థలాలను విక్రయించిన వారిని, అక్కడ ఇండ్ల నిర్మాణానికి సహకరించిన అధికారులను వెంటనే అరెస్టు చేయాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది శ్రీకాంత్ దేవరుప్పుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూసీ స్థలాలను అమ్మి పేద ప్రజలను మోసగించిన వారి తాలూకు ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసి బాధిత కుటుంబాలకు పంచిపెట్టాలని కోరారు. రెవెన్యూ, హైడ్రా అధికారులు ముందుగా గుప్పెడు దుఃఖంతో ఉన్న పేద ప్రజలకు ముందుగా దీనిపై అవగాహన కల్పించి మానసికంగా వారిని సన్నద్ధం చేసి అక్కడ నుంచి తరలించాలని శ్రీకాంత్ సూచించారు. ఎలాగైతే కొంతమంది పెద్దలకు అధికారులు సమయం ఇచ్చి కాళీ చేయమని ముందస్తు నోటీసులు ఎలాగ ఇస్తున్నారో, అదేవిధంగా మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న పేదలకు కూడా సమయం ఇచ్చి వారి వస్తు సామాగ్రి తరలించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే నష్టపరిహారం కింద పేద కుటుంబాలకు పరిహారం చెల్లించి, డబుల్ బెడ్ రూమ్ ఇస్తే ప్రజలు ధైర్యంగా ఉండగలుగుతారని, ఉన్నవారికి ఒక న్యాయం లేని వారికి ఒక న్యాయం అనే విధంగా ప్రభుత్వం చర్య ఉండ కూడదన్నారు.బావి తరాలకు ప్రకృతి సంపద అందాలనే ప్రభుత్వ ఆలోచనను,హైడ్రాఅనే సంస్థను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో హైడ్రాను మరింతగా విస్తరించి అవినీతి అధికారులు,ప్రజాప్రతినిధులు, కబ్జాదారులు ఎవరైనా సరే చర్యలు తీసుకోవాలని, హైడ్రా ద్వారా ప్రకృతి సంపదని పరిరక్షించాలని శ్రీకాంత్ కొరియర్. ఈ మహా యజ్ఞంలో మేము సైతం మీతో ఉంటామని పేర్కొన్నారు.

## పెబ్బేరు ఎంఈవో ఆఫీస్ లో వసూలు రాజాలు

- గురుకుల సీట్ల కోసం ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల అడ్డదారులు
- స్కూళ్ల పేరుతో కోచింగ్ సెంటర్లు హాస్టళ్ల నిర్వహణ
- పెబ్బేరులో పట్టించుకునే నాథుడు కరువు




**పెబ్బేరు, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** గురుకులాల్లో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య, ఉచిత భోజన వసతి లభిస్తుండడంతో సీట్ల కోసం ఈ మధ్య పోటీ విపరీతంగా పెరిగింది. ఇందులో ప్రవేశాల కోసం ఏటా టీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారు.రిజర్వేషన్లను బట్టి 4 వ తరగతి విద్యార్థులు మాత్రమే పరీక్ష రాయడానికి అర్హులు. అందులోనూ 9 నుంచి 11, 13 ఏళ్ల వయసు ఉన్నవాళ్లే రాయాలి. ఒకసారి పరీక్ష రాసిన వాళ్లు రెండోసారి రాయడానికి వీల్లేదు.ఇదే అదునుగా పెబ్బేరు పట్టణ కేంద్రంలో గల్లీకో ప్రైవేటు కోచింగ్ సెంటర్ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఎలాగైనా మీ బిడ్డకు సీటు సాధించి పెడుతామని నిరుపేద తల్లిదండ్రులకు గాలం వేస్తున్నారు.దండిగా డబ్బులు తీసుకొని అన్నీ మేనేజ్ చేస్తున్నారు.వనపర్తి జిల్లాలోని పెబ్బేరు పట్టణ కేంద్రంలోని చాలా కోచింగ్ సెంటర్లకు విద్యాశాఖ నుంచి అనుమతులు లేవు. ఏదో ఒక స్కూల్ పేరుతో అనుమతి పొందడం, ఆ తర్వాత స్కూల్ రూల్స్ ను పక్కన పెట్టి కేవలం గురుకుల, నవోదయ కోచింగ్ సెంటర్లను కొనసాగిస్తున్నారు. వనపర్తి జిల్లా విద్యాధికారి, పెబ్బేరు, ఎంఈవోలకు, ఈ విషయం తెలిసినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. పైగా స్కూళ్ల పేరుతో అనుమతులు తీసుకొని రూల్స్ కు విరుద్ధంగా హాస్టళ్లు ఏర్పాటు చేసి, నాసిరకం భోజనం పెడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.

# ప్రశ్నించే తత్వాన్ని అలవరచు కోవాలి

- కేయూ ప్రొఫెసర్స్ డాక్టర్ వై. వెంకయ్య
- కేయూ లో పిడిఎస్యు భారీ విద్యార్థి ప్రదర్శన
- 50 వసంతాల స్వర్ణోత్సవ సభ







**వరంగల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** దేశ అభివృద్ధికి ప్రధాన ఆటకంగా మారిన కుల, మత, లింగ, ఆర్థిక అసమానతలును కూకటివేళ్లతో పకలించి వేసి దోపిడి, పీడన, అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపనకు నేటి విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్.వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. గురువారం కాకతీయ యూనివర్సిటీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవ సభ" కామర్స్ సెమినార్ హాల్ లో జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ అధ్యక్షతన జరిగింది. దీనికంటే ముందు కేయూ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించటం జరిగింది.ఈ 50 వసంతాల స్వర్ణోత్సవ సభలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేయూ ప్రొఫెసర్స్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ లు మాట్లాడారు.నేటి విద్యార్థి యువతలో ప్రగతిశీల భావాలు లోపించటం వలన విదేశీ పాశ్చాత్య సంస్కృతికి గురవుతూ, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, ధూమపానం, మద్యపానం లాంటి దురాలవాట్లకు గురై విలువైన నిండు జీవితాలను నాశనం చేసుకుంటూ కన్న తల్లిదండ్రులకు, సమాజానికి తీరని శోకాన్ని మిగిల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత 78 సంవత్సరాలుగా విద్యారంగంలో తీసుకు వస్తున్న సంస్కరణలేవి కూడా దళిత, గిరిజన అట్టడుగు వర్గ పేదలకు ఉచిత ,నాణ్యమైన ,కామన్ విద్యా విధానాన్ని అందించలేక పోయాయని తెలిపారు. కేయూ ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ దేశంలో విద్య ,ఉద్యోగ ,ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వాల చిత్తశుద్ధి కొరవడటం వలన దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులు, వలసలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పి.డి.ఎస్.యు.శాస్త్రీయ వైఖరితో గత 50 ఏళ్లుగా విద్యారంగ సమస్యలు మొదలుకొని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఎన్నో నిర్వహించిందని, విద్యార్థుల్లో, సమాజంలో ప్రగతిశీల భాజాలాన్ని నింపి, భారత విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిందని గుర్తు చేశారు.దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, తలరాతలు మాత్రం మారటం లేదని, విద్య రంగంలో కొఠారి కమిషన్ సూచనలు ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. సభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. విప్లవ విద్యార్థి వీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీ పాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య,కోలా శంకర్, దుస్సచేరాలు, రంగవల్లి, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా, మారోజు వీరన్న లాంటి విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించే ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు.విప్లవ విద్యార్థి వీరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, బొమ్మ సాంబయ్య,కోలా శంకర్, దుస్సచేరాలు, రంగవల్లి, మధుసూదన్ రాజ్, వరహాలు, రమణయ్య, చాంద్ పాషా, మారోజు వీరన్న లాంటి విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కంపాటి పృధ్వి, పి.డి.ఎస్.యు. పూర్వ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవి, రాష్ట్ర నాయకులు ముల్క రవి, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి నరసింహారావు, జిల్లా నాయకులు వినయ్, వంశీ, హర్ష,రవి, రాజు, అజాహర్, కేయూ నాయకులు అశోక్, నరేష్, పృధ్విరాజ్, అనూష, సంగీత, స్వాతి తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ గా హేమలత గౌడ్

**తుక్కుగూడ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకటన**

**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తానని తుక్కుగూడ మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన బరిగెల హేమలత రాజు గౌడ్ అన్నారు. కోర్టు ఉత్తర్వులతో బీజేపీ కౌన్సిలర్‌కు తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్‌గా బరిగెల హేమ లతకు అవకాశం దక్కింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడ కొత్త మున్సిపల్ ఛైర్ పర్సన్ గా బరిగెల హేమలత గౌడ్ ఎన్నిక మొదటి నుంచి వివాదంగా మారింది. మున్సిపల్ చైర్మన్ కుర్చీ అనూహ్యంగా కోర్టు ఉత్తర్వులతో బరిగెల హేమలత రాజు గౌడ్ అదృష్టం వరించింది. కోర్టు ఉత్తర్వులు ప్రకారం పదవీకాలం మూడు నెలలు ఉన్నపటికీ అనేక వివాదాల నడుమ బీజేపీ కౌన్సిలర్ గౌడ సామాజిక వర్గానికి చెందిన బరిగెల హేమలత గౌడ్‌కు దక్కింది. కోర్టు ఉత్తర్వులు మేరకు కలెక్టర్ ఆదేశాలతో ఆర్డిఓ బరిగెల హేమలత రాజు గౌడ్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఆమెకు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ స్వీట్ తినిపించారు. పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ నాకు వచ్చిన తక్కువ సమయంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ధ్యేయంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రామ్ బిజెపి అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు శివకుమార్ గౌడ్, రాజమోని రాజు ముదిరాజ్, జాపాల భావన సుధాకర్, బోధ యాదగిరిరెడ్డి, రాగన్నమోని మౌనిక మహేందర్, తూర్పు అనిత జయరాజ్, కొప్పుల పద్మ శివయ్య గౌడ్, బాకీ విలాస్, సహకార బ్యాంక్ డైరెక్టర్ చింతల స్వరూప రఘుమారెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువులో నిర్మించిన భవనం కూల్చివేత

**సంగారెడ్డి జిల్లాలో హైడ్రా అధికారుల పంజా**

**సర్వత్రా హర్షం వ్యక్త పరుస్తున్న ప్రజలు**





**సంగారెడ్డి, సెప్టెంబర్ 26(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువులు కుంటల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా సంగారెడ్డి జిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారు. గురువారం కొండాపూర్ మండలం మల్క పూర్ చెరువులో అక్రమంగా నిర్మాణం చేసిన నాలుగు అంతస్తుల భావం రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల సహకారంతో కూల్చి వేశారు. గతంలో పలుమార్లు నోటీసు అధికారులు ఇచ్చిన కబ్జాదారులు పట్టించు కోలేదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చెరువు ప్రదేశంలో అక్రమంగా నిర్మాణం చేసిన భవనం నేల మట్టం చేశారు. భారీ గ్రానేట్లు పెట్టీ పేల్చి వేశారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చి వేశారు. ఆ భారీ బ్లాస్టింగ్ జరుగడంతో హెూంగార్డు గోపాల్ తలకు గాయాలైయ్యాయి. వెంటనే గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఒక్క జిల్లాల్లో చెరువులు కుంటలు కబ్జాలు చేసిన వారి గుండెల్లో గుబులు మొదలైంది. మా వైపు వస్తారా అంటూ సంబంధిత అధికారులకు పోన్ చేసి తెలుసు కోవడం మొదలు పెట్టారని తెలుస్తుంది. సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీలల్లో హైడ్రా అధికారులు పర్యటించి అక్రమా ర్కుల పై కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు. మరో వైపు మేధావులు స్వచ్ఛంధ సంస్థల సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

## చావనైనా చస్తాం... మా ఇళ్ల జోలికి వస్తే ఊరుకోం

**రామంతపూర్ మూసి పరిహారిక ప్రాంత మహిళల ఆందోళన**

**రామంతాపూర్, సెప్టెంబర్ 26(నిఘా న్యూస్):** హైడ్రా వచ్చే అవకాశం ఉందని ముందుగానే ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ మూసి పరివాహక ప్రాంతంలోని కేసీఆర్ నగర్, కేటీఆర్ నగర్, బాలక్రిష్ణ నగర్లలో సామాన్య ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ ఇళ్ల జోలికి రావద్దని హెచ్చరించారు. ఇక్కడున్న ఇళ్లన్నీ మహిళల పేరు పైనే ఉన్నాయని, తమ ఇళ్ల జోలికొస్తే ఊరుకోబోమన్నారు. కాయకష్టం చేసుకుని డబ్బులు పెట్టి కొనుక్కున్నామని, చావనైనా చస్తాం కానీ ఇల్లు ఖాళీ చేయమని నిరసన వ్యక్తం చేశారు. 25- 30 సంవత్సరాలుగా నివాసముంటున్న తాము ఎక్కడికి వెళ్లాలని ఆవేద వ్యక్తం చేశారు. రెక్కాడితే గాని కానీ డొక్కా నిండని కుటుంబాలు ఉన్నాయని, తమకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన అవసరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



## విశాఖ ఉక్కు కోసం..
# దశలవారిగా ఆందోళనలు

- అక్టోబర్ 1,2,3 తేదీలలో రిలే నిరాహార దీక్షలు
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకుల వెల్లడి



**విశాఖపట్నం, సెప్టెంబర్26 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారంపై అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ, ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు కర్మాగార పరిరక్షణ సమితి ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా నేడు గుంటూరు నగరంలో ఏఐటియుసి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్నటువంటి వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాసు, నల్లమడ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్ల రాజమోహన్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, ఏఐఎఫ్టియు న్యూ జిల్లా కార్యదర్శి కూరపాటి కోటయ్య, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి సిప్తి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ వలి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిరణ్, ఏరువాక రైతు సంఘం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు, కిసాన్ జిల్లా కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ వేలాదిమంది పోరాట ఫలితంగా, 32 మంది విద్యార్థి, యువకుల ప్రాణ త్యాగాలతో, 64 మంది వామపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీల పదవి త్యాగాలతో ఏర్పడినటువంటి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నేటి ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ తాను ప్రధానమంత్రి అయిన ఈ 11 సంవత్సరాల పదవీకాలంలో ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను ఏర్పాటు చేయనటువంటి అత్యంత నీచమైన రికార్డు నెలకొల్పిన దేశ ప్రధాని నేడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ఏకైక ఉక్కు పరిశ్రమను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు, అంబానీ, ఆదానిలాంటి సొంత వ్యక్తులకు అప్పనంగా దోచి పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాడని అది ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసినట్టేనని ఆ విధమైనటువంటి నీచ ప్రయత్నాన్ని పోరాటాలతో తిప్పికొడతామని వారు హెచ్చరించారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు ప్రజా సంఘాలు సంసిద్ధమవుతున్నాయని అక్టోబర్ 1,2,3తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని, గుంటూరు జిల్లాలో ఈ దీక్షలు కలెక్టర్ కార్యాలయం ముందు కొనసాగునున్నాయని, ఈ దీక్ష శిబిరాలలో కార్మిక,రైతు,విద్యార్థి యువజన మహిళ, వ్యవసాయ కార్మిక ఇతర ప్రజా సంఘాలన్నీ పాల్గొననున్నాయని ఈ కార్యక్రమాలకు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించేటువంటి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించాలని ప్రత్యక్ష ఉద్యమాలలో పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటియుసి నాయకులు పుప్పాల సత్యనారాయణ గురుబ్రహ్మం, కృష్ణ మాస్టారు, మంగ శ్రీనివాసు కూరాకుల రాంప్రసాద్, రాజు, జగన్నాథం, ఏఐవైఎఫ్ నాయకులు జంగాల చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో డీజే వాడకంపై నిషేధం..?



**హైదరాబాద్ పోలీసుల రౌండ్ టేబుల్ సమావేశం**


**పాల్గొన్న వివిధ పార్టీల ఎమ్మెల్యేలు మత పెద్దలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 26(నిఘా న్యూస్):** డీజేల విషయంలో త్వరలో గైడ్‌లైన్స్ జారీ చేస్తామని డీజీపీ జితేందర్ ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా పోలీసు ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రారంభించారు. ర్యాలీల్లో డీజే, టపాసుల వాడకంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ మాట్లాడుతూ 'డీజే శబ్దాలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, నివాసాల్లో వయసుమీరిన వారు ఇబ్బంది పడుతున్నారు. డీజే శబ్దాలు శృతి మించడంతో గుండె అదురుతుందని ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీలో విపరీతంగా డీజే నృత్యాలు చేశారని,పబ్‌లో డ్యాన్సులు చేసినట్టే ర్యాలీల్లో చేస్తున్నారని తెలిపారు. డీజే శబ్దాలు కట్టడి చేయాలని అనేక సంఘాల నుండి తమకు వినతులు అందాయన్నారు.

ఈ నేపథ్యంలో వివిధ వర్గాలను పిలిచి సమావేశం ఏర్పాటు చేసినట్లు సిపి వెల్లడించారు. అందరి అభిప్రాయం తీసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని, ఆ తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. డీజే శబ్దాలు కంట్రోల్ చేయకపోతే ఆరోగ్యాలు దెబ్బతింటాయని సీవీ ఆనంద్ తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ అధికారులు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, భాజపా ఎమ్మెల్యే రాజాసింగ్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల ప్రతినిధులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## జనావాసాలకు దూరంగా...
# స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను తరలించాలి

**ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం**



**కేశంపేట, సెప్టెంబర్ 26(నిఘా న్యూస్):** పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు. 2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది. పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పులపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## బానిస బతుకులకు...
# విముక్తి కల్పించిన ఐలమ్మ



**భావితరాలకు స్ఫూర్తి ఐలమ్మ జీవితం**

**బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కే.లక్ష్మణ్**



**నాంపల్లి, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** భూమికోసం భుక్తి కోసం బానిస బతుకుల విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేసిందని నిజాం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రజక సెల్ అధ్యక్షులు మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కౌలుకు తీసుకొని తాను పండించిన పంటను దేశముఖ్ రేపాక రామ్ చంద్రరెడ్డి తన అనుచరులతో ధాన్యాన్ని దొంగతనంగా తరలించుకొని పోవడానికి ప్రయత్నించగా వారిని ఎదిరించి తరిమికొట్టిన వీరనారి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని అన్నారు. బాంచన్ కాల్మొక్త అన్న బానిస బ్రతుకుల నుండి బడుగులను విముక్తి చేసిన వీరవనిత ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ఐలమ్మ జీవితాన్ని విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చాలని హైదరాబాదులో ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏదైనా జిల్లాకు ఐలమ్మ పేరును నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ సంఘటన మంత్రి శేఖర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీలు రామ్ చందర్ రావు ఈశ్వరప్ప నందనం దివాకర్, సర్వేష్ మహేష్, సరోజ, జయ, విజయ తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ సాధ్యమైంది

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 26(నిఘా న్యూస్):** తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, ఐలమ్మ మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి ఎమ్మెల్యే కార్యలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అమే పోరాట పటిమను కొనియాడారు. తన పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందనన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసాల బుచ్చిరెడ్డి ,పట్నం మాణిక్యం, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు జీవిశ్రీనివాస్ రాధాకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ శ్రవణ్ రెడ్డి ప్రేమనందం చింటూ ,పరుశురాం మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐలో సిబ్బంది కొరత

**పడిగాపులు కాస్తున్న వినియోగదారులు**




**వలిగొండ, సెప్టెంబరు 26(నిఘా న్యూస్):** వలిగొండ మండల పట్టణ కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెడ్డరేపాక బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ బ్రాంచ్ వలిగొండలో అవసరమైన సిబ్బంది లేకుండా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెడ్లరేపక బ్రాంచ్లో స్టాప్ మొత్తము 5గురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ వలిగొండ బ్రాంచ్ లో క్యాషియర్ మేనేజర్ తప్ప మిగతా సిబ్బంది లేరు బ్యాంకు పని మీద ప్రజలు వెళ్లిన చాలా ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకు సంబంధించిన సమాచారం అడిగినా సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు. ఈ రెండు బ్యాంకుల పరిధిలో చుట్టుముట్టు 20 గ్రామాల ప్రజలు బ్యాంకులో గ్రామాల్లో ఉన్న ప్రజలు వద్ద పైసలు వేసుకోవడం తీసుకోవడం కొన్ని కోట్ల నడుస్తున్న బ్యాంకు అధికారులు లేకపోవడం ఎంత ఇబ్బందో ప్రభుత్వం దృష్టిలో తీసుకొని అధికారులు బ్యాంకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై చర్య తీసుకొని బ్యాంక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు.

## అనుమానంతో ప్రియురాలిపై కత్తితో దాడి

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు**

**ప్రియురాలిని ఆసుపత్రికి తరలించారు**



**ఉప్పల్, సెప్టెంబర్ 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో ప్రియురాలి పై ప్రేమికుడు కత్తితో దాడి చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సెక్టర్ ఎస్సై చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం భువనగిరికి చెందిన విద్యార్థిని (20),సాయి కుమార్(24) మొయినాబాద్‌లో విఆర్కే మహిళా కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతోంది. ఇరువురు కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. కొన్ని రోజులుగా ప్రియురాలు సాయి కుమార్ తో దూరంగా ఉంటుంది. సాయంత్రం కాలేజ్ బస్సులో భావన ఇంటికి వస్తున్న క్రమంలో ఉప్పల్ రింగ్ రోడ్ లో బస్ దిగి సాయికుమార్ కలిసింది. భావన దగ్గర ఉన్న సెల్ ఫోన్ సాయికుమార్ లాక్కొని సోషల్ మీడియా అకౌంటును చెక్ చేస్తున్నాడు. తన ఫోను తీసుకునే ప్రయత్నం చేయగా ఒక్కసారిగా భావనపై సాయికుమార్ కత్తితో దాడి చేయగా యువతికి స్వల్ప గాయం అయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే భావనను ఆస్పత్రికి తరలించారు. సాయి కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com